ప్రజాశక్తి

శనివారం 26 ఏప్రిల్ 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

పారిశ్రామిక ప్రగతికి ముందడుగు వేయాలి

కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి - విజయవాడ : ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త నినాదంతో పారిశ్రామిక ప్రగతి సాధిద్దామని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. విజయవాడ రైతు శిక్షణ కేంద్రంలో ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్తపై ఏర్పాటుచేసిన కార్యశాలను శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ ప్రారంభించారు. మహిళల సారథ్యంలో ఇప్పటికే విజయవంతంగా నడుస్తున్న వివిధ సంస్థలు ఏర్పాటుచేసిన ఉత్పత్తుల స్టాళ్లను పరిశీలించారు. ఓ చిన్న ఆలోచనను గొప్ప ప్రాజెక్టుగా మలిచి విజయవంతమైన వ్యాపారంగా తీర్చిదిద్దడంలో మహిళా పారిశ్రామికవేత్తల అసోసియేషన్ (ఏఎల్‌ఈఏపీ) పోషిస్తున్న కీలకపాత్రను అసోసియేషన్ ప్రతినిధులు వివరించారు. ఇప్పటికే పరిశ్రమలను విజయవంతంగా నిర్వహిస్తున్న ఎనిమిది మంది పారిశ్రామికవేత్తలు తమ కార్యకలాపాలను వివరిస్తూ భవిష్యత్తులో పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనుకునే మహిళలను చేయిపట్టి నడిపించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పునర్భవ శక్తివేల్ (పునర్భవ సస్టైనబుల్ ప్రొడక్ట్స్), సీహెచ్ జితేంద్రియ (ఆకతి బయోగ్రీన్), కీర్తన (9 నట్జ్), మాధురి (శ్రీ శ్యామలాంబ ఫుడ్ ప్రొడక్ట్స్), శ్రీకాంత్ (శ్రీకాంత్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్), నవీన్ (ట్విల్స్), డి.విజయదుర్గ (శ్రీ సహస్ర ఇండస్ట్రీస్), పార్వతి (మన అర్బన్ బౌల్).. స్వయం సహాయక సంఘాల మహిళలకు విలువైన సూచనలు ఇచ్చారు. కార్యశాల ఉద్దేశాన్ని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మీడియాకు వివరించారు. ఈకార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, యూసీడీ పీవో పి.వెంకట నారాయణ, జిల్లా గ్రామీణ సమాఖ్య అధ్యక్షులు కల్పన, అర్బన్ సమాఖ్య అధ్యక్షులు మీనాక్షి, అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా రాష్ట్ర సారథి కనకదుర్గమ్మ పాల్గొన్నారు.

జ్యోతిప్రజ్వలన చేస్తున్న మహిళా పారిశ్రామికవేత్తలు; చిత్రంలో కలెక్టర్ లక్ష్మీశ

నిషేధిత జాబితా నుండి భూముల తొలగింపులో అక్రమాలు !

- ఎస్సైన్డ్, షరతులు గల పట్టా భూముల వ్యవహారంపై పరిశీలన పూర్తి
- ప్రభుత్వానికి నివేదిక
- చర్యలకు ఉపక్రమణ ?

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

వైసిపి ప్రభుత్వ హయాంలో ఎస్సైన్డ్, షరతులగల పట్టా భూముల ఫ్రీ హోల్డ్ (22ఎ రిజిస్ట్రేషన్ నిషేధిత జాబితా నుంచి తొలగింపు)లో జరిగిన అక్రమాలపై రెవెన్యూ యంత్రాంగం క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేసింది. ఈ అక్రమాలకు సంబంధించిన నివేదికను ప్రభుత్వానికి అందించింది. ఈ నేపథ్యంలో భూ అక్రమాలకు పాల్పడిన మాజీ ప్రజాప్రతినిధులు, సహకరించిన అధికారులపై త్వరలోనే చర్యలు తీసుకునేందుకు అధికార యంత్రాంగం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

నాలుగు రకాల భూములను 22ఎ ప్రభుత్వ భూముల జాబితా నుంచి తొలగిస్తూ గత వైసిపి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో కృష్ణాజిల్లాలో షరతులు గల పట్టా భూములు 18,384 ఎకరాలు, ఎస్సైన్డ్ భూములు 807 ఎకరాలను ఈ జాబితా నుంచి తొలగించారు. అయితే టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ భూములను ఫ్రీ హోల్డ్ చేయడంలో అక్రమాలు జరిగాయని, వీటి వెనుక గత ప్రభుత్వ హయాంలోని మాజీ ప్రజాప్రతినిధుల హస్తం ఉందని ఆరోపించింది. ఈ భూములను తిరిగి నిషేధిత జాబితా 22ఎ లోకి తీసుకు వచ్చింది. అంతేగాక క్షేత్రస్థాయిలో పరిశీలించి భూముల ఫ్రీ హోల్డ్‌లో జరిగిన అక్రమాలను గుర్తించాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించింది. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపిన జిల్లా యంత్రాంగం అక్రమాలపై నివేదికను తయారు చేసి ప్రభుత్వానికి అందించింది.

286.22 ఎకరాల అక్రమ రిజిస్ట్రేషన్లు

కృష్ణాజిల్లాలో 33,731 ఎకరాల వ్యవసాయ భూములను పేదలకు ఎస్సైన్డ్ చేశారు. ఈ భూములను అమ్మడం, కొనడంపై నిషేధం ఉండేది. అయితే గత వైసిపి ప్రభుత్వం 20 ఏళ్లుగా ఎస్సైన్డ్ లబ్ధిదారుడు సాగు చేసుకుంటున్న భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించడానికి ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో జిల్లాలోని ఎస్సైన్డ్ భూముల్లో 3,393 ఎకరాలను ఫ్రీ హోల్డ్ చేయడానికి అనుకూలమైనవిగా తొలుత గుర్తించారు. అప్పటి ప్రజాప్రతినిధులు

సిఫార్సు చేసిన 807.34 ఎకరాలను ఫ్రీ హోల్డ్ చేశారు. ఈ భూముల్లో 286.22 ఎకరాలు నిబంధనలకు విరుద్ధంగా ఫ్రీ హోల్డ్ అయినట్లు అధికారులు గుర్తించారు. అంతేగాక ఫ్రీ హోల్డ్ అయిన కొద్ది రోజులకే చేతులు మారాయని, రిజిస్ట్రేషన్లు కూడా జరిగాయని గుర్తించారు. షరతులు గల పట్టాలకు సంబంధించి మరో 2.77 ఎకరాలు నిబంధనలకు విరుద్ధంగా ఫ్రీ హోల్డ్ చేయడంతోపాటు, రిజిస్ట్రేషన్లు జరిగినట్లు గుర్తించారు.

చర్యలు ఎవరిపైన ?

ఈ భూముల అక్రమాలు గుర్తించిన అధికార యంత్రాంగం చర్యలకు సన్నద్ధమవుతోంది. అప్పట్లో భూముల ఫ్రీ హోల్డ్‌కు సిఫార్సు చేసిన మాజీ ప్రజాప్రతినిధులు లేక వారి బినామీలు చేసిన లావాదేవీలు, సంబంధిత ప్రజాప్రతినిధుల అక్రమాలకు సహకరించిన అధికారుల వివరాలను నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఈనేపథ్యంలో భూముల ఫ్రీ హోల్డ్ అక్రమాలకు కారకులైన వారిపై త్వరలోనే చర్యలు ఉంటాయనే చర్చ జరుగుతోంది.

ప్రధాని రాకకు పటిష్ట ఏర్పాట్లు

అధికారులకు వీరపాండ్యన్ ఆదేశం

ప్రజాశక్తి - గన్నవరం : రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనులను ప్రారంభించేందుకు ప్రధాని నరేంద్ర మోడీ మే 2న గన్నవరం విమానాశ్రయానికి రానున్న నేపథ్యంలో ఏర్పాట్లు పూర్తి చేయాలని ప్రధాని పర్యటన కార్యక్రమ రాష్ట్ర నోడల్ అధికారి, రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ కమిషనర్ వీరపాండ్యన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర్‌రావులతో కలిసి గన్నవరం విమానాశ్రయంలో ముందస్తు భద్రతా ఏర్పాట్లను వీరపాండ్యన్ పరిశీలించారు. తొలుత వారు అంతర్జాతీయ టెర్మినల్ వద్ద విఐపి విరామశాల, ఆగమనం, నిర్గమన ప్రదేశాలు పరిశీలించారు. అనంతరం రాష్ట్ర నోడల్ అధికారి జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ లతో కలిసి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరపాండ్యన్ మాట్లాడుతూ ఈనెల 28న ఎస్పీజీ వారు రానున్నారని, ఆ రోజు సాయంత్రం అధికారులందరితో సమావేశం నిర్వహించి ఏర్పాట్లను సమీక్షిస్తారన్నారు. ఆలోగా జిల్లా కలెక్టర్ ఎవరికి అప్పగించిన పనులు, ఏర్పాట్లు అని కూడా తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ బాలాజీ మాట్లాడుతూ ప్రధాని పర్యటనకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. ఎస్పి గంగాధరరావు మాట్లాడుతూ తనతోపాటు 8 మంది డిఎస్పీలను, ఇద్దరు అడిషనల్ ఎస్పితోపాటు తాను బందోబస్తు ఏర్పాట్లు పర్యవేక్షిస్తామన్నారు. ఈసమావేశంలో విమానాశ్రయం డైరెక్టర్ ఎంఎల్‌కె. రెడ్డి, గుడివాడ, మచిలీపట్నం, ఉయ్యూరు ఆర్డీఓలు బాలసుబ్రమణ్యం , స్వాతి, హేలా షారోన్, డ్వామా, డిఆర్‌డిఎ పీడీలు శివప్రసాద్, హరిహరనాథ్, డిపిఓ అరుణ, జిల్లా అగ్ని మాపక అధికారి ఏసురత్నం, ఆర్టీవో శ్రీనివాస్, డీఎఫ్ఓ సునీత, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ నటరాజు, ఆర్ అండ్ బి ఇంజనీర్ లోకేష్, డి ఎం హెచ్ ఓ డాక్టర్ శర్మిష్ట, జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, గన్నవరం డిఎస్పి శ్రీనివాసరావు, డీఎస్ఓ పార్వతి, గన్నవరం ఆర్టీసీ డిఎం శివాజీ, గన్నవరం ఉయ్యూరు తహసిల్దార్లు శివయ్య, సురేష్ కుమార్ ఆక్టోపస్ కమాండోలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వీరపాండ్యన్

ధర్నా చేస్తున్న ఆర్‌టిసి పెన్షనర్లు

పిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం వద్ద ధర్నా

ప్రజాశక్తి - గుంటూరు : ఏపీఎస్ ఆర్టీసీ పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ హై పెన్షన్ దరఖాస్తులను స్వీకరించాలని, కనీస పెన్షన్ రూ.9 వేలకు పెంచాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం గుంటూరు కష్ణనగర్‌లో ఉన్న పెన్షన్ ప్రాంతీయ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. కష్ణా, గుంటూరు ప్రకాశం జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో పెన్షనర్లు పాల్గొన్నారు. ధర్నాలో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కానాల గంగాధరరావు మాట్లాడుతూ కార్మిక ఉద్యోగ పెన్షనర్లకు వ్యతిరేకంగా తీసుకుంటున్న ప్రావిడెంట్ ఫండ్ చర్యల్ని ప్రతి ఒక్కరూ అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. కార్మికుల ఉద్యోగ విరమణ నాటికి ఉన్న జీతాన్ని బట్టి పెన్షన్ ఇవ్వాల్సి ఉందన్నారు. ఈకార్యక్రమంలో దశరథ రామి రెడ్డి, కే కోటేశ్వరరావు, సత్యవతి, హరిప్రసాద్, రవి శంకర్, శేషగిరిరావు, ఆనందరావు, మస్తాన్ రావు ఆదినారాయణ, బాషా ఖాన్, నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

20న దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

- మెప్మా ఆర్‌పి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి
- సిఐటియు అనుబంధ సంఘంలో 420 మంది చేరిక

సమావేశంలో మాట్లాడుతున్న ధనలక్ష్మి

ప్రజాశక్తి - విజయవాడ : మెప్మా ఆర్పీల ఉద్యోగుల సంఘం (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ధనలక్ష్మి, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏవి నాగేశ్వరావు సమక్షంలో విజయవాడ నగర వ్యాప్తంగా సుమారు 420 మంది ఆర్‌పీలు స్వచ్ఛందంగా సిఐటియు అనుబంధ సంఘంలో చేరారు. ఎపి మెప్మా ఆర్‌పి ఉద్యోగుల సంఘం (సిఐటియు) విజయవాడ నగర విస్తృతస్థాయి సమావేశం వి.ఝాన్సీ అధ్యక్షతన విజయవాడ బాలోత్సవ భవన్‌లో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా కె.ధనలక్ష్మి మాట్లాడుతూ వేతనం పెంపు, గ్రేడింగ్ విధానం రద్దు, ఉద్యోగ భద్రత, ఇతర సమస్యల పరిష్కారం కోసం వచ్చేనెల 20న జరిగే దేశ వ్యాప్త సమ్మెలో ఆర్‌పిలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కావాలంటే ఐక్యంగా భవిష్యత్ పోరాటాలకు సిద్ధంగా ఉండాలన్నారు. పలు సార్లు జరిగిన చర్చల సందర్భంగా ఉన్నత స్థాయి అధికారులు ఇచ్చిన హామీల అమలు కోసం చిత్తశుద్ధితో పని చేయాలని కోరారు. ఆర్‌పిల సమస్యలు పరిష్కరించాలని గత మార్చి 20న ఆందోళన చేశామని, దీంతో మార్చి 24న మెప్మా ఎమ్‌డి... మెప్మా ఆర్‌పి ఉద్యోగుల సంఘం (సిఐటియు) రాష్ట్ర నాయకులతో చర్చించారన్నారు. బకాయి వేతనాలు ఇస్తామని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామని, ఆగిన లాగిన్స్‌ని పునరుద్ధరిస్తామని అధికారులు హామీనిచ్చారని అన్నారు. ఈసమావేశంలో మెప్మా ఆర్‌పి ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు ఎ.కమల, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వర రావు, నగర నాయకులు కె.దుర్గారావు, ఇ.వి నారాయణ, మెప్మా ఆర్పీల యూనియన్ నగర కార్యదర్శి ఎల్.శ్రీదేవి, జి.శివలక్ష్మి, కె.సుష్మ, జి.సలోమి, బి.భవానీ, ఎన్‌విడి.భవానీ పాల్గొన్నారు.

దోమల వ్యాప్తికి చర్యలు

కలెక్టర్ లక్ష్మీశ, విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాశక్తి - వన్‌టౌన్ : నివాస ప్రాంతాలు, పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసి దోమల వ్యాప్తిని అరికట్టాలని జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రపంచ మలేరియా దినోత్సవం ఫ్రైడే డ్రై డేను పురస్కరించుకొని శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, మలేరియా విభాగం, నగర పాలక సంస్థ వైద్య ఆరోగ్యశాఖ సంయుక్త అధ్వర్యంలో విజయవాడ జక్కంపూడి కాలనీలో కలెక్టర్ లక్ష్మీశ, మున్సిపల్ కమిషనర్ ధ్యాన చంద్ర మలేరియా నివారణ అవగాహనా ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఒ డా. యం సుహాసిని, డిప్యూటీ డీఎం అండ్‌హెచ్ఓ డా.ఉషారాణి, జిల్లా మలేరియా అధికారి డా.మోతీబాబు, విఎంసి హెల్త్ ఆఫీసర్ డా.గోపాల్ నాయక్, బయాలజిస్ట్ సూర్య నాయక్ పాల్గొన్నారు.

కలెక్టర్ లక్ష్మీశ, కమిషనర్ ధ్యానచంద్ర, డిఎంహెచ్ఒ సుహాసిని

ఉగ్రవాదుల దాడికి ఛాంబర్ ఖండన

ప్రజాశక్తి - విజయవాడ : పహల్గాంలో ఉగ్రవాదుల కిరాతక చర్యను విజయవాడ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు గడ్డం బాల వెంకట రవికుమార్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదులు పేట్రేగిపోయి అతి కిరాతకంగా 28 మంది పర్యాటకులను కాల్చి చంపడం అమానుషమన్నారు. మతుల్లో ఇద్దరు విదేశీయులు కూడా ప్రాణాలు కోల్పోవడం విచారకరమన్నారు. పర్యాటకులపై ఉగ్రవాదుల ఈ దుశ్చర్యను అందరూ ముక్తకంఠంతో ఖండించాలన్నారు. బాధిత కుటుంబాలకు అందరూ బాసటగా నిలవాల్సిన సమయమిదన్నారు. దేశం మొత్తం ఏకతాటిపై నిలబడి ఉగ్రవాదుల ఏరివేతకు ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు.

వైద్య ఆరోగ్య శాఖలో పోస్టుల భర్తీకి దరఖాస్తులు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఎన్‌టిఆర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పరిపాలనా నియంత్రణలో కొన్ని పోస్టుల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ ఎం.సుహాసిని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంట్రాక్ట్ ప్రాతిపదికన పోస్టుల భర్తీకి అర్హత ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తును, అందుబాటులో ఉన్న ఖాళీలు, అర్హత వివరాలను **ntr.ap.gov.in/notice/recruitment.** వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. దరఖాస్తులను జిల్లా లెప్రసీ ఎయిడ్స్ అండ్ టిబి అధికారి, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లాలో మాత్రమే మాన్యువల్‌గా/ రిజిస్టర్ పోస్ట్ ద్వారా సమర్పించాలని సూచించారు. ఈనెల 25 నుండి 30వ తేదీ వరకు అన్ని పని దినాల్లో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు అవసరమైన అన్ని సర్టిఫికెట్లతో పాటు పంపాలని కోరారు.

పెట్టుబడుల కోసం ఎన్‌ఆర్‌ఐలకు ఆహ్వానం : ఎంపి శివనాథ్

ప్రజాశక్తి-విజయవాడ : ఎన్‌ఆర్‌ఐలతోపాటు ఇతర పారిశ్రామికవేత్తలు ఎపిలో పెట్టుబడులు పెట్టడానికి ఎలాంటి సంకోచం లేకుండా ముందుకు రావాలని ఆహ్వానిస్తున్నట్లు ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు. నగరంలోని తన కార్యాలయంలో ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ఎపి పారిశ్రామిక అభివద్ధికి కషి చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆహ్వానం పలుకుతున్నామన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్న ఎన్‌ఆర్‌ఐలను వెనక్కి పంపించేందుకు వైసిపి నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. ఆరోపణలను ఖండిస్తున్నట్లు తెలిపారు. తనపై విమర్శలు చేసిన వ్యక్తి సామాన్యుడని, రాజకీయాల నుంచి తప్పుకున్న వ్యక్తి అని అన్నారు. ఆయన మాటలు ఎవరూ విశ్వసించటం లేదన్నారు.

ప్రధాని పర్యటన బందోబస్తుపై సిపి సమీక్ష

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్ర రాజధాని అమరావతి పున:నిర్మాణం పనుల శంకుస్థాపనకు మే 2న ప్రధాని మోడీ వస్తున్న నేపథ్యంలో శాంతి భద్రతలు, ట్రాఫిక్ పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బందోబస్తు ఏర్పాట్లపై ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్‌వి రాజశేఖర్‌బాబు సమీక్షించారు. కమిషనర్ కార్యాలయంలో సిపి అధ్యక్షతన పోలీసు అధికారులతో జరిగిన సమావేశంలో సిపి రాజశేఖరబాబు మాట్లాడుతూ పటిష్ట బందోబస్తుకు ఆదేశాలు జారీచేయడంతో పాటు, తగు సూచనలు ఇచ్చారు. సమావేశంలో డిసిపిలు కె.జి.వి.సరిత, తిరుమలేశ్వర రెడ్డి, ఎబిటిఎస్.ఉదయారాణి, కష్ణ మూర్తి నాయుడు, ఎస్.వి.డి.ప్రసాద్, ఎడిసిపిలు జి.రామకష్ణ , ఎ.వి.ఎల్ ప్రసన్న కుమార్, ఏం.రాజారావు, కె.కోటేశ్వరరావు, ఎసిపిలు, సిఐలు పాల్గొన్నారు.

శక్తి యాప్ ఆవశ్యకతపై విస్తృతంగా అవగాహన

ప్రజాశక్తి - విజయవాడ : మహిళలు, బాలికల రక్షణకు ఉన్న చట్టాలపై, శక్తి యాప్ ఆవశ్యతపై శుక్రవారం శక్తి టీం బృందాలు అవగాహన కల్పించాయి. మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆంధ్రా లేయోలా, ఎస్‌ఆర్‌ఆర్ అండ్ సివిఆర్ తదితర కళాశాలల్లో, వివిధ ప్రదేశాల్లో యువతులకు, మహిళలకు అవగాహన కల్పించారు. మొబైల్లో శక్తి యాప్‌ను డౌన్లోడ్ చేసుకునే విధానం, దాని ఉపయోగాలు, బాల్య వివాహాలు, బాల కార్మిక, వెట్టిచాకిరీ వ్యవస్థలు, మానవ అక్రమ రవాణా, ఫోక్సో యాక్ట్, మాదకద్రవ్యాల నిషేధం, డయల్ 112, 1098, 1930 తదితర అంశాలను వివరించారు.

విఎంసి కమిషనర్ పర్యటన

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శుక్రవారం క్రాంబే రోడ్, బైపాస్ రోడ్, సితార రోడ్, అంబేద్కర్ రోడ్, సివిఆర్ ఫ్లైఓవర్, జక్కంపూడి ప్రాంతాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పారిశుధ్య సిబ్బందితో సమన్వయంతో ప్రతిరోజు రోడ్లు పరిశుభ్రంగా ఉంచాలని, అంతర్గత రోడ్లలో ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా పరిశుభ్రపరచాలని అధికారులను ఆదేశించారు.

డ్రైవింగ్ సర్టిఫికెట్లు ప్రదానం

ప్రజాశక్తి - విజయవాడ : భారీ వాహనాలు నడిపే డ్రైవర్లు ఆహార జాగ్రత్తలు పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన, అగ్నిమాపక సేవల విభాగం డైరెక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్ అన్నారు. ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ వారి మోడల్ డ్రైవింగ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ అండ్ రీసెర్చ్ సెంటరులో 32 రోజులపాటు హెవీ వెహికల్ డ్రైవింగ్ శిక్షణ పూర్తి చేసిన 1081, 1082 బ్యాచి ట్రైనీలకు ఆయన సర్టిఫికెట్లు అందచేశారు. బాపులపాడు మండలం అంపాపురంలో శుక్రవారం జరిగిన కార్యక్రమానికి అసోసియేషన్ అధ్యక్షులు నాగుమోతు రాజా అధ్యక్షత వహించారు.

పేరు మార్పు / సవరణ

నేను మొహ్మద్ రజియా సుల్తానా, W/o మొహ్మద్ అరిపుల్లా, నివాసం: డోర్ నెం. 1428, కండ్రిక, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా.
ప్రస్తుత ఆధార్‌లో నా పేరు మొహ్మద్ రజియా సుల్తానా, W/o మొహ్మద్ అరిపుల్లా అని ఉన్నది. నా భర్తతో ముస్లిం సాంప్రదాయం ప్రకారం విడాకులు తీసుకున్న తర్వాత నా పేరును **మోటేపల్లి రవళి, D/o మోటేపల్లి నారాయణరావు (MOTEPALLI RAVALI, D/o MOTEPALLI NARAYANA RAO)** గా పుట్టింటి పేరునకు మార్పు చేసుకోవటం జరుగుతుంది. ఆధార్‌లో మార్పు చేయుటకు.

పాస్ పుస్తకము పోయినది

కృష్ణాజిల్లా, ఉయ్యూరు నగరపంచాయతీ, విష్ణాలయం బజారు, డోరు నెం.4-40-2 వాస్తవ్యులు మైనం ముక్కంటి (లేటు) గారి కుమార్తె మైనం లావణ్య అను నా యొక్క ఐసిడిఎస్ ప్రాజెక్ట్, స్త్రీ శిశు సంక్షేమశాఖ, ఉయ్యూరువారు నా పేరున బాలికా శిశుసంరక్షణ పథకం క్రింద ఎంపిక చేసి నాకు 579/ఏ4/01 నెంబరు గల పాస్ పుస్తకము ఇచ్చియున్నారు. ఒరిజినల్ కాపీ మా వద్ద నుండి పోయినది. మా ఇంటి చుట్టుపక్కల మరియు మారిన ఇల్లు చుట్టుప్రక్కల వెతికియున్నాము. ఒరిజినల్ కాపీ దొరికియుండలేదు. ఎవరికైనను దొరికినయెడల నా చిరునామాకు సమాచారం తెలుపగలరు.

ఎం.లావణ్య
9014325508

ఒరిజినల్ సర్టిఫికెట్లు పోయినవి

బొర్రా శ్రావణి, (తండ్రి) బొర్రా లక్ష్మణస్వామి, డోర్ నెంబర్ 3-7 పోడు గ్రామం, నిడమర్రు, కృత్తివెన్ను మండలం, కృష్ణాజిల్లాకి చెందిన పదవతరగతి ఒరిజినల్ మార్క్ లిస్టు నంబర్ (1513105384) మరియు టిసి లు ఏప్రియల్, 5 ,2025 తారీకున బైక్ పై వస్తుండగా గూడూరు మండలం.గూడూరు సెంటరు వద్ద జారి పోయినవి.దొరికిన వారు ఈ క్రింది అడ్రస్ కు తెలియజేయగలరు.

గూడవల్లి హరి శ్రావణి W/o గూడవల్లి కొండా
డోర్ నెంబర్ 1-15, గూడూరు గ్రామం
గూడూరు మండలం
కృష్ణా జిల్లా, పిన్ కోడ్ 521149.
ఫోన్ నెంబర్.8008135603

గ్రామపంచాయతీ కార్యాలయం, తరిగొప్పల

ఉంగుటూరు మండలం, కృష్ణాజిల్లా.

టెండరు ప్రకటన

తేది : 10-3-2025

కృష్ణాజిల్లా, ఉంగుటూరు మండలం, తరిగొప్పల గ్రామతంచాయతీ నందు ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహించుటకు కాంట్రాక్టు పద్ధతిపై టెండర్లు ద్వారా పనులు నిర్వహించుటకు గాను ది. 01-4-2025 నుండి 30-3-2026 వరకు అనగా 1 సం॥ కాలం టెండరు పద్ధతిపై పనిచేయుటకు గాను టెండర్లు ది. 18-3-2025వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 12-00 గం.లకు కార్యదర్శి గారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగానీ పంచాయతీ కార్యాలయంలో టెండర్లు స్వీకరించబడును. తదుపరి 3-00 గం.లకు హాజరైన వారి సమక్షంలో టెండర్లు పరిశీలన చేయబడును. తరువాత టెండరుదారులను ఆమోదించబడును.కావున ఇతర విషయాలు కార్యాలయం పనిచేయు వేళల్లో తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనివివరము	పనివారి సంఖ్య	టెండరు డిపాజిట్	కాలవ్యవధి
1.	ట్యాంకు ఆపరేటర్	1	1000/-	1-4-2025 నుండి 31-3-2026 వరకు
2.	వీధి లైట్లు	1	1000/-	
3.	పారిశుధ్య నిర్వహణ	1	1000/-	
4.	కంప్యూటర్ ఆపరేటర్	1	1000/-	

పి.ఎస్.నోట్ : 1) నిధుల నిల్వ బట్టి నెలకు ఒక పర్యాయము సొమ్ము చెల్లించబడును.
2) డిపాజిట్ చెల్లించిన వారి టెండర్లు స్వీకరించబడును.
3) పనిలో అనుభవం వున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
4) ఏ కారణం చేతనైనా టెండరు వాయిదా వేయు అధికారం గ్రామపంచాయతీ కార్యదర్శికి అధికారం కలదు.
5) వ్యక్తులు పనులకు సరిగా హాజరు కాపోతే పనిలో నుండి తీసివేయబడును.

సం॥ పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, తరిగొప్పల

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

గవర్నర్ పేట-1 బ్రాంచి-34640
డి.నెం.33-21-23, మంజు టవర్స్, ఐకాన్ పబ్లిక్ స్కూల్ పక్కన, సీతారాంపురం, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

(Rule 8(1)) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం. 54) ప్రకారము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **గవర్నర్‌పేట-1 బ్రాంచి (34640)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: మెస్సర్స్ KVICS ఫార్మాస్యూటికల్ కంపెనీ లిమిటెడ్,** మేనేజింగ్ డైరెక్టర్: కలకోటి శ్రీనివాస రెడ్డి, డైరెక్టర్: కలకోటి విజయలక్ష్మి, చిరునామా: 2వ అంతస్తు, డి.నెం. 3-119, సిండికేట్ కాలనీ, రామవరప్పాడు, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-521108. **హామీదారు-1: శ్రీ కలకోటి శ్రీనివాస రెడ్డి,** తండ్రి: కె.సుబ్బారెడ్డి, డి.నెం. 48-11/1-2/ఎన్, కరెన్సీ నగర్, ఓం నమోశివాయ అపార్ట్‌మెంట్స్, ఎస్.ఎఫ్-6, నమోశివాయ వీధి, విజయవాడ (అర్బన్), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520008. **హామీదారు-2: శ్రీమతి కలకోటి విజయలక్ష్మి,** భర్త: కలకోటి శ్రీనివాస రెడ్డి, డి.నెం. 48-11/1-2/ఎన్, కరెన్సీ నగర్, ఓం నమోశివాయ అపార్ట్‌మెంట్స్, ఎస్.ఎఫ్-6, నమశివాయ వీధి, విజయవాడ (అర్బన్), కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-520008. **హామీదారు-3: శ్రీమతి కలకోటి వసంత లక్ష్మి,** భర్త: సుబ్బా రెడ్డి, డి.నెం. 48-11/1-2/ఎన్, కరెన్సీ నగర్, ఓం నమోశివాయ అపార్ట్‌మెంట్స్, ఎస్.ఎఫ్-6, నమశివాయ వీధి, విజయవాడ (అర్బన్), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520008 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.20,36,763.71 పై** (అక్షరాలా ఇరవై లక్షల ముప్పై ఆరు వేల ఏడు వందల అరవై మూడు రూపాయల డెబ్బై ఒక్క పైసలు మాత్రమే) + వడ్డీ, ఇతర ఖర్చులు, నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేదీ. 18-01-2025న** డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూల్ 8 ప్రకారము **తేదీ. 21-04-2025న** దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **గవర్నర్‌పేట-1 బ్రాంచి (34640)** వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.20,36,763.71 పై** (అక్షరాలా ఇరవై లక్షల ముప్పై ఆరు వేల ఏడు వందల అరవై మూడు రూపాయల డెబ్బై ఒక్క పైసలు మాత్రమే) వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి వుండునని ఇందు మూలముగా ఋణగ్రహీత / హామీదారులకు హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13 (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

సమానమైన తనఖా: కృష్ణాజిల్లా, విజయవాడ తూర్పు, విజయవాడ మరియు ఇప్పుడు గుణదల జిల్లా రిజిస్ట్రార్‌గా అప్‌గ్రేడ్ చేయబడింది, కృష్ణా జిల్లా మరియు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మరియు గుణదల సబ్ రిజిస్ట్రార్ పరిధిలో విజయవాడ, గుణదల, కరెన్సీ నగర్, రెండవ లైన్, అసెస్మెంట్ నెం.1073145729, అసెస్మెంట్ నెం.286608, మున్సిపల్ వార్డ్ నెం.33బి, డోర్ నెం.48-11/1-2/ఎన్ మరియు పన్ను రసీదు రెవెన్యూ వార్డ్ నెం.2ఏ, ఆర్.ఎస్.నెం. 348/3లో ఉన్న "ఓం నమః శివాయ అపార్ట్‌మెంట్స్" యొక్క రెండవ అంతస్తులో 742.5 చ.అ.ల ప్లింత్ ఏరియా, 25.0 చ.అ.ల కామన్ ఏరియా, 20.0 చ.అ.ల బాల్కని మరియు సెల్లార్‌లో స్కూటర్ పార్కింగ్ ఏరియా, సాధారణ అవసరాలు మరియు సౌకర్యాలతో కూడిన మొత్తం 865.0 చదరపు గజాల విస్తీర్ణంలో 43.0 చ.గజాలు లేదా 35.9 చ.మీ.ల సమానమైన స్థలంలో పేర్కొనబడని మరియు విభజించబడని వాటా గల ఆస్తికి **హద్దులు: తూర్పు:** బి. నరసింహం గారి ఆస్తి, **దక్షిణం:** పి. సోమసుందరం గారి ఆస్తి, **పడమర:** 33.0 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** బి.అంజయ్య గారి ఆస్తి. **ఫ్లాట్ ఎస్.ఎఫ్-6 కు హద్దులు: తూర్పు:** శూన్యాకాశము, **దక్షిణం:** శూన్యాకాశము, **పడమర:** కారిడార్ మరియు సాధారణ మార్గం, **ఉత్తరం:** శూన్యాకాశము.

తేది: 21-04-2025
ప్రదేశము: విజయవాడ

అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానము, పెనుగంచిప్రోలు

యన్.టి.ఆర్ జిల్లా

ఇ-ప్రొక్యూర్‌మెంట్-కం-షార్ట్ టెండర్ - కం- బహిరంగ వేలము ప్రకటన

Computer No.76867/2024 Dt.25.04.2025

వ.నెం.	ప్రక్రియ	వివరము
1	**పెనుగంచిప్రోలు సర్వే** నెం. 50,51 లో య.**18.00** - య.**6.00** ల చొప్పున **3 బిట్లు** కౌలు నిమిత్తం 2025-2026 సంవత్సరమునకు రూ.50,000/- చొప్పున ధరావత్తు. **(4వ పర్యాయము)**	
2	1. దేవస్థానము ప్రాంగణము క్యాంటిన్ ప్రక్కన గల షాపులు ఉన్నవి ఉన్నట్లుగా అప్పగించిన తేది నుండి ది.31.03.2027 వరకు **(6 వ పర్యాయము)** షాపు 1 కి చొప్పున. **ధరావత్తు రూ.20,000/-** (షాపు ఒక్కింటికి) 2. దేవస్థానము ప్రాంగణము వాహన పూజలకు ఎదురుగా ఉన్న షాపులు - 4 నెం **ధరావత్తు రూ.25,000/-** (షాపు ఒక్కింటికి)	
3	దేవస్థానము నందు నిరుపయోగముగా స్క్రాప్ ఐటములు పాత ఇనుము/కలప ఇత్తడి/రాగి/విధ్యుత్ పరికరములు/పైపులు/కంప్యూటర్స్ పార్టులు /ఎలక్ట్రికల్ వస్తువులు మరియు ఇతర ఐటములు ఉన్నవి ఉన్నట్లుగా తీసుకొనిపోవుటకు ఐటముల వారీగా బహిరంగ వేలము. డిపాజిట్: కంప్యూటర్స్ పార్టులు, ఎలక్ట్రికల్ ఐటములకు కలిపి **డిపాజిట్ రూ. 25 వేలు, సివిల్ ఐటములకు డిపాజిట్ రూ.20 వేలు,**	
4	ది.01.07.2025 నుండి ది.31.03.2026 వరకు (9 నెలలు) మున్నేరు ఆవల దేవస్థానము కళ్యాణ మండపము ప్రాంగణములో గల 2 షెడ్లు, 4 ఏ.సి గదులు ఉన్నవి ఉన్నట్లుగా నిర్వహించుకొను లైసెన్సు హక్కునకు **డిపాజిట్ రూ. 3 లక్షలు**	
5	ఇ-ప్రొక్యూర్ మెంట్ & సీల్డ్ టెండర్	100% కంపోస్టబుల్ క్యారీ బ్యాగులు 50 Microns, 10x14 సైజు D-Cut, | దేవస్థానము వారి వివరములతో సరఫరా - టెండర్ ఖరారు తేది నుండి ది.31.03.2026 వరకు: 25 వేలు డిపాజిట్ www.apeprocurement.gov.in ది.26.04.2025 నుండి అందుబాటులో ఉండును.

1. పైన తెల్పిన బహిరంగ వేలం పాటలు G.O.M.S.No.425,426 నందలి నిభందనల ప్రకారం మరియు దేవాదాయ ధర్మాదాయ చట్టం అనుసరించి 30/87 లోని ఆందు నిబంధనలను అనుసరించి శ్రీయుత కమీషనర్, దేవాదాయ, ధర్మదాయశాఖ, గొల్లపూడి, విజయవాడ వారి అమోదపు ఉత్తర్వులకు లోబడి నిర్వహించబడును.
2. బహిరంగ వేలములో పాల్గొను వారు తమకు సంబంధించిన ఆధార్ కార్డు/ఓటర్ గుర్తింపు కార్డు/చిరునామా దృవీకరణ పత్రము తప్పని సరిగా ఒరిజినల్ మరియు జిరాక్సు కాపిలతో పాటకు హాజరు కావలను .
3. పాటదారులు ధరావత్తు సొమ్మును కార్యనిర్వహణాధికారి, శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం, పెనుగంచిప్రోలు వారు పేరున డి.డి రూపములో మాత్రమే చెల్లించవలెను. నగదు స్వీకరించబడదు. హెచ్చుపాట దారు పాట ముగిసిన వెంటనే హెచ్చుపాట మొత్తం ముందస్తుగా బ్యాంకు ద్వారా చెల్లించవలెను.
4. టెండర్ షెడ్యూల్ జారీ తేది.26.04.2025 నుండి ది.03.05.2025 వరకు, టెండర్ దాఖలు తేది. 03.05.2025 ఉదయం గం.11.00 వరకు. బహిరంగ వేలము ముగిసిన తదుపరి హాజరైన టెండర్ దారుల సమక్షంలో టెండర్ బాక్సు తెరువబడును. మిగిలిన వివరములు దేవస్థాన కార్యాలయ పనివేళలలో సంప్రదించగలరు.

శ్రీ అమ్మవారి సేవలో

శ్రీ జంగాల శ్రీనివాసరావు
చైర్మన్ మరియు ధర్మకర్తల మండలి సభ్యులు

బిహెచ్.వి.యస్.యన్. కిషోర్ కుమార్
డిప్యూటీ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి

తాగునీటి ఎద్దడి రానీయొద్దు : వెనిగండ్ల

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాము

ప్రజాశక్తి-గుడివాడ : ప్రస్తుత వేసవి సీజన్లో గుడివాడ ప్రజలు త్రాగునీటి ఎద్దడి ఎదుర్కోకుండా అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. పట్టణంలోని హెడ్ వాటర్ వర్క్సును అధికార యంత్రాంగంతో కలిసి ఎమ్మెల్యే రాము శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్త, పాత సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లో మోటార్ల ద్వారా నీటిని నింపే ప్రక్రియను పరిశీలించారు. ట్యాంకులో నీటి సామర్థ్యాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే అదనపు మోటర్లు ఏర్పాటు చేసి, వేగవంతంగా ఎస్.ఎస్ ట్యాంకుల్లో నీటిని నింపాలని అధికారులకు సూచించారు. అనంతరం పట్టణ అభివద్ధి, శానిటేషన్ మెరుగు, తదితర ప్రజా సమస్యలపై పురపాలక సంఘ కార్యాలయంలో అధికార యంత్రాంగంతో ఎమ్మెల్యే రాము సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై అధికారులతో ఎమ్మెల్యే రాము మాట్లాడారు. శానిటేషన్ మెరుగు, ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడంపై అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్, అసిస్టెంట్ కమిషనర్ వి.శ్రీనివాసరావు, ఎ.సి.పీ వి. ఏసుబాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఏఎస్ఎన్ ప్రసాద్, డీఈలు వరప్రసాద్, సతీష్‌చంద్ర, శివాజీ, ఏ.ఈలు షేక్ రఫీ, రాజేష్, మేనేజర్ జీ.టి నాయుడు పాల్గొన్నారు.

అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

ప్రజాశక్తి-గుడివాడ: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ, పట్టణ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని నూతన మున్సిపల్ కమిషనర్ మనోహర్‌కు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సూచించారు. శుక్రవారం స్థానిక రాజేంద్రనగర్‌లోని ఆయన స్వగృహంలో గుడివాడ మున్సిపల్ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన మనోహర్ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం పట్టణ స్థితిగతులపై కొద్దిసేపు కమిషనర్‌తో ఎమ్మెల్యే రాము మాట్లాడారు. ప్రజలకు మంచి జరిగే కార్యక్రమాలకు తన సంపూర్ణ సహకారం ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు పారాదర్శకంగా అందేలా, పురపాలక సంఘం పనిచేయాలని ఎమ్మెల్యే రాము అన్నారు. ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ, మున్సిపల్ అధికారులు, సిబ్బంది సహకారంతో ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ గుడివాడ అభివద్ధికి శక్తి వంచన లేకుండా కషి చేస్తానని నూతన కమిషనర్ మనోహర్ పేర్కొన్నారు.

ప్రజాదర్బార్‌లో వినతుల స్వీకరణ

ప్రజాశక్తి-గుడివాడ : ప్రజా సమస్యలు పరిష్కారమే ప్రజా దర్బార్ ముఖ్య ఉద్దేశ్యమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. స్థానిక ఏలూరు రోడ్డులోని ప్రజా వేదికలో శుక్రవారం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రజా దర్బార్ నిర్వహించి, ప్రజల నుండి సమస్యల వినతులను స్వీకరించారు. ప్రజా సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే పలు సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు ఫోన్లు చేసి తక్షణ చర్యలు తీసుకున్నారు. ప్రజావేదిక కార్యాలయం నిరంతరం అందుబాటులో ఉంటుందని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ప్రజా దర్బార్లో గుడివాడ 27, 28, 29 వార్డుల ప్రజలతో పాటుగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు సమస్యల వినతులను ఎమ్మెల్యే రాముకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ రూరల్ టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవి, గుడివాడ పట్టణంలోని పలు ప్రాంతాలకు చెందిన కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

క్షతగాత్రునికి పరామర్శ

ప్రజాశక్తి-గుడివాడ: ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన విశాలాంధ్ర గుడివాడ విలేకరి గూడపాటి రాజును శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పరామర్శించారు. స్థానిక పెద్దఎరుకపాడులోని రాజు స్వగృహానికి ఎమ్మెల్యే విచ్చేసి రాజు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పెద్దు శ్రీకాంత్, సిపిఐ ఏరియా కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబు, ఏపియుడబ్ల్యూజె జిల్లా నాయకులు పాత శ్యామ్, గుడివాడ ప్రెస్ క్లబ్ కార్యదర్శి మహ్మమద్ జబీవుల్లా, నాయకులు గూడపాటి గోపాలకృష్ణ, ఓలేటి రాజేష్, దండాబత్తిన జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

చేపల చెరువులకు తాగునీరు

ప్రజాశక్తి-నందివాడ: పంట కాలువలను నింపుకునేందుకు ప్రభుత్వం కాలువలకు తాగునీరు విడుదల చేయగా మండలంలోని చేపల, రొయ్యల చెరువుల యజమానులు నీటిని చౌర్యం చేయడంతో శివారు గ్రామాల తాగునీటి చెరువులకు వెళ్లాల్సిన నీరు వెళ్లకపోవడంతో వేసవిలో తాగునీటి సమస్య తలెత్తే ప్రమాదం పొంచి ఉంది వాస్తవానికి తాగునీటి కాల్వలపై పర్యవేక్షణ చేయవలసిన అధికారులు ముడుపులకు ఆశపడి పత్తా లేకుండా పోయారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నందివాడ,తుమ్మలపల్లి, ,కుదరవల్లి, ఇలపర్రు తదితర గ్రామాల్లో నీటిచౌర్యం జరుగుతుందని అధికారులు దష్టికి తీసుకువెళ్లిన ఏ ఒక్కరూ స్పందించకపోవడం కొసమెరుపు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి శివారు గ్రామాల తాగునీటి చెరువులు పూర్తిగా నిండేలా చర్యలు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

వినియోగదారుడికి నష్టపరిహారం చెల్లించాలి

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్

బ్యాంకు నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించిన మచిలీపట్నం జవారుపేట యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్‌ను వినియోగదారుడికి లక్ష రూపాయలు నష్టపరిహారం, 15 వేల రూపాయలు కోర్టు ఖర్చులతో పాటు అక్రమంగా సరెండర్ చేసిన ఎల్ఐసి పాలసీలపై తొమ్మిది శాతం వడ్డీతో సహా చెల్లించాలని కృష్ణాజిల్లా వినియోగదారుల కమిషన్ అధ్యక్షులు సిహెచ్. కిషోర్ కుమార్, సభ్యులు ఎం. పద్మరెడ్డి ఎస్.శ్రీలక్ష్మి శుక్రవారం తీర్పు చెప్పారు. మచిలీపట్నంకు చెందిన ఎల్ఐసి విశ్రాంత విస్తరణ అధికారి పర్వతనేని మోహన్‌రావు మచిలీపట్నం జవార్ పేట యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో గతంలో తన ఎల్ఐసి పాలసీలను హామీగా పెట్టి ఓవర్ డ్రాఫ్ట్ లోను తీసుకున్నారు. సక్రమంగా పేమెంట్ చేస్తూ ఉండగా వినియోగాదారుడికి సమాచారం ఇవ్వకుండా బ్యాంకు నిబంధనలకు వ్యతిరేకంగా మోహన్‌రావు చెందిన పాలసీలను బ్యాంక్ మేనేజర్ ఎల్ఐసికి సరెండర్ చేసి వినియోగదారుడిని ఆర్థిక పరంగా నష్టపరిచారు. నిబంధనల ప్రకారం అదనపు షూరిటీ ఇస్తానని చెప్పినా బ్యాంక్ అధికారి ఎల్ఐసి పాలసీలను సరెండర్ చేసి తనకు ఆర్థికపరంగా నష్టపరిచారని పాలసీ ప్రకారం తనకున్న బీమా కవరేజ్ పోయిందని జిల్లా వినియోగదారుల ఫోరమ్‌లో ఫిర్యాదు దాఖలు చేశారు. దీనిపై శుక్రవారం వినియోగదారుల కమిషన్ తీర్పునిచ్చింది.

మలేరియాపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి-గుడివాడ: ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక బాపూజీనగర్‌లోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో, స్థానిక ఎన్టీఆర్ స్టేడియం గ్రౌండ్స్ నందు ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అర్బన్ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ సూపర్‌వైజర్ వి.రామారావు, భారత్ వికాస్ పరిషత్ అధ్యక్షులు తిరుమలశెట్టి హారిక, సభ్యులు, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.వి. సత్యనారాయణ, ట్రెజరర్ చలువాది మోహన్‌రావు, జిల్లా గవర్నర్ సనకా సుబ్బారావు, జిల్లా ట్రెజరర్ చిన్నం గంగాధరరావు, పామర్తి కేశవ, సామి రామ్మోహన్ రావు, తాతా భాస్కర్‌రావు, సిహెచ్ మల్లిక్, వీరశేఖర్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

ప్రజాశక్తి-అవనిగడ్డ: గురువారం రాత్రి మోపిదేవ వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో అవనిగడ్డకు చెందిన ఇద్దరు యువకులు మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రాం పరామర్శించారు. శుక్రవారం అవనిగడ్డలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో మతుల తల్లిదండ్రులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. యాస బాల భాస్కర్ వంతుల సుధాకర్ మృతి పట్ల తన ప్రగాఢ సంతాపం తెలుపుతూ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే మండలి వద్ద ప్రసాద్ అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ బం డే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, టిడిపి నాయకులు కొట్టే విజయ్, కొండవీటి పాండురంగారావు తదితరులు ఉన్నారు.

హుండీ ఆదాయం రూ.7.60 లక్షలు

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డలో వేంచేసియున్న శ్రీ లంకమ్మ అమ్మవారి ఆలయంలోని హుండీ ఆదాయం రూ.7.60 లక్షలు వచ్చినట్లు దేవాలయ అధికారులు తెలిపారు. శుక్రవారం హుండీలను దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో లెక్కించగా 22 రోజులకు అమ్మవారి వార్షిక జాతరను పురస్కరించుకొని ఏడు లక్షల 59వేల 770 రూపాయలు ఆదాయం వచ్చినట్లు మచిలీపట్నం దేవాలయాల తనిఖీ అధికారి శ్రీనివాస్ తెలిపారు. గత సంవత్సరం కన్నా 75 వేల రూపాయల ఆదాయం ఈ ఏడాది పెరిగినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి యార్లగడ్డ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ యాసం శ్రీరాములు, అన్నపురెడ్డి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మెరిట్ విద్యార్థులకు సత్కారం

మెరిట్ విద్యార్థులను సత్కరిస్తున్న దేవరపల్లి సురేష్

ప్రజాశక్తి-ఘంటసాల: ఘంటసాల జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో చదివి పదవ తరగతిలో మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన డి.జయ సింధూన(573), చరణ్ తేజ(567), ఆకాష్(561), స్రవంతి(534), నాగ కుమారి(524), సంజన(521)లను స్థానిక గౌతమ్ ట్యుటోరియల్స్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అత్యధిక మార్కులతో సత్తా చాటుతూ ప్రభుత్వ స్కూళ్ల ఖ్యాతిని పెంచుతున్న విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ట్యుటోరియల్ నిర్వాహకురాలు మెరుగు ప్రశాంతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంఘ నేతలు డి.కోటయ్య, మెరుగు వేణుగోపాలరావు, పి.గోవర్ధన్ రావు, ఎస్.సుబ్రహ్మణ్యం, మేడేపల్లి సుబ్బారావు, ఎం. వెంకటేశ్వరరావు, దివ్య పాల్గొన్నారు.

లారీ ట్రాన్స్‌పోర్టు కార్యాలయంపై దాడి

ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడ మార్కెట్ యార్డు వద్ద టిడిపి నేత అడుసుమిల్లి శ్రీనివాస్‌కు చెందిన లారీ ట్రాన్స్పోర్ట్ కార్యాలయంపై మున్సిపల్ మాజీ టిడిపి ఫ్లోర్ లీడర్ లింగం ప్రసాద్ సొంత తమ్ముడు లింగం చిట్టిబాబు తన అనుచరులతో కలిసి అర్ధరాత్రి మూకుమ్మడి దాడి చేసి కార్యాలయంలో ఫర్నిచర్, సీసీ కెమెరాలు ధ్వంసం చేశారు. అర్ధరాత్రి కార్యాలయం పరిసరాల్లో విధ్వంసం సష్టిస్తూ సి.సి కెమెరాలను సైతం ధ్వంసం చేశారు. అడ్డుకున్న స్థానికులపై కూడా దాడిచేసి, వారిని చంపేస్తామంటూ బెదిరించినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. విషయం తెలుసుకుని సంఘటనా స్థలానికి చేరుకున్న టూటౌన్ ఎస్.ఐ దాడికి పాల్పడిన వారిని వదిలేయడం వివాదాస్పదమైంది. టిడిపి నాయకుని ప్రోద్భల్యంతోనే లింగం చిట్టిబాబు, అతని అనుచరులను వదిలేసారని అడుసుమిల్లి శ్రీనివాస్ ఆరోపిస్తున్నారు. తన కార్యాలయంలో మూడు లక్షల నగదు, విలువైన వస్తువులు ఎత్తుకెళ్లారని ట్రాన్స్పోర్ట్ నిర్వాహకుడు అడుసుమిల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ సి.ఐ సిహెచ్ నాగప్రసాద్ తెలిపారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహం

ప్రజాశక్తి-గన్నవరం: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో గన్నవరం నియోజకవర్గ స్థాయిలో మొదటి రెండు స్థానాలు సాధించిన వాణి విద్యానికేతన్ స్కూల్ విద్యార్థులకు వీరవల్లి గ్రామ నాయకులు కలపాల శ్రీధర్ (రాజబాబు) శ్రీ శైలజ దంపతులు ఘనంగా సత్కరించారు. 590 మార్కులు సాధించి నియోజవర్గ మొదటి స్థానం సాధించిన షేక్ జలీలహ్, 569 మార్కులు సాధించి ద్వితీయ స్థానం సాధించిన శ్రావ్యశ్రీలను, వారి తల్లిదండ్రులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఇద్దరు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10,116 చొప్పున నగదు బహుమతి అందజేశారు. అనంతరం స్కూల్ కరస్పాండెంట్ నందిగం రవికుమార్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటి ఛైర్మన్ గుండపనేని ఉమావరప్రసాద్, మాజీ సర్పంచులు నందమూరి కృష్ణప్రసాద్, పిల్లా రామరావు, ఉప సర్పంచ్ లంక అజయ్ తదితరులు పాల్గొన్నారు.

'పది'లో గణేష్ హైస్కూల్ ప్రభంజనం

ప్రజాశక్తి-ఉంగుటూరు: మండలంలోని పెద్దఆవుటపల్లి శ్రీ గణేష్ హైస్కూల్ విద్యార్థులు పదవ తరగతిలో నూరు శాతం ఫలితాలు సాధించటంతో పాటు టాప్ స్థాయిలో ర్యాంకులు పొందడం ద్వారా ప్రభంజనం సృష్టించారని ప్రిన్సిపాల్ రామకృష్ణ తెలిపారు. ఎ.ఇస్సాక్ 582, పి.వైష్ణవి దేవి 580, బి హర్ష వర్ధన్ రెడ్డి 569, వి.ఎలిషా. 568, ఎన్.యేసుబాబు 567 మార్కులు సాధించారని తెలిపారు. సోషల్‌లో నలుగురు విద్యార్థులు వంద మార్కులు, లెక్కల్లో 8 మంది వంద మార్కులు సాధించినట్లు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను, తల్లిదండ్రులను అభినందించారు.

ముగిసిన పరీక్షలు

ప్రజాశక్తి-మొవ్వ : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్రయోగి కూచిపూడి కళా పీఠం కూచిపూడిలో ఎంపిఎ ద్వితీయ సంవత్సరం నాలుగవ సెమిస్టర్ ప్రాయోగిక పరీక్షలు శుక్రవారంతో ముగిశాయి. ఈ పరీక్షలకు పరీక్షకులుగా నాట్యాచార్య ఏలేశ్వరుపు వెంకటేశ్వర్లు, డాక్టర్ వేదాంతం రాదేశ్యం వ్యవహరించారు. నృత్య రూపకల్పన, నట్టువాంగంపై పరీక్షలు నిర్వహించగా చీఫ్ సూపరింటెండెంట్‌గా డాక్టర్ చింతా రవి బాలకృష్ణ వ్యవహరించారు. మొత్తం 17 మంది విద్యార్థులు హాజరయ్యారు.

శివాలయం పునర్నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి-గన్నవరం: బాపులపాడు మండలం రంగన్నగూడెం శివారు సింగన్నగూడెం గ్రామంలోని శ్రీ గంగాపార్వతీ సమేత శ్రీ సోమేశ్వర స్వామివార్ల దేవస్థానం (శివాలయం)కు నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ల వెంకటగోపాలకృష్ణారావు, మాజీ సర్పంచ్ మణికృష్ణ శుక్రవారం లక్ష రూపాయలు విరాళంగా అందించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పునఃనిర్మాణ కమిటీ అధ్యక్షులు కొట్టే రాజకోటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఉప సర్పంచ్ బెజవాడ వెంకట కృష్ణారావు, రంగన్నగూడెం నీటి సంఘం ఉపాధ్యక్షులు బత్తుల సాంబశివరావు పాల్గొన్నారు.

డ్రైవర్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలి

గాయపడిన బాషా

ప్రజాశక్తి - వీరులపాడు : జుజ్జూరులో లారీ డ్రైవర్ బాషాపై దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షురాలు ఎ.కమల, జిల్లా నాయకులు ఎం.సోమేశ్వర రావు డిమాండ్ చేశారు. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ నూజివీడు ప్రాంతానికి చెందిన డ్రైవర్ భాషా మహారాష్ట్ర నుంచి విజయవాడకు ఉల్లిపాయల లోడుతో వెళ్తున్న క్రమంలో గురువారం రాత్రి సుమారు ఒంటిగంట సమయంలో జుజ్జూరు గ్రామం నుంచి కంచికచర్ల వైపు వెళుతున్న క్రమంలో లారీ ఎదురుగా కారు ఉండటంతో హారన్ కొట్టిన లారీ డ్రైవర్‌పై కారులోని యువకులు విచక్షణా రహితంగా దాడి చేయడాన్ని ఖండించారు. లారీ అద్దాలను సైతం పగలకొట్టారని ఈ క్రమంలో డ్రైవర్ భాషాకు తీవ్ర గాయాలు పాలయ్యాడని అన్నారు.

గాయాలతో పోలీస్ స్టేషన్‌కి వెళ్ళిన డ్రైవర్‌కు రాజీ కుదిర్చిన పోలీసులు

తీవ్ర గాయాలతో లారీ డ్రైవర్ భాషా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా దాడి చేసిన వ్యక్తులకు బాధితుడికి మధ్య పోలీసులు రాజీ చేశారు. దీంతో పోలీసుల తీరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. విలేకరి, సిఐటియు మండల కార్యదర్శి లాల్ అహ్మద్ గౌస్ లారీ డ్రైవర్ భాషాపై జరిగిన దాడి ఘటనపై మీడియా గ్రూప్‌లో వార్త రాసిన నేపథ్యంలో దాడికి పాల్పడిన వ్యక్తి ఫోన్‌లో చంపేస్తానని బెదిరించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసిశిక్షించాలని డిమాండ్ చేశారు.

పాలేరులో ఉచిత ఈత శిక్షణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణ సమీపంలోని పాలేరులో వేసవి ఉచిత శిక్షణ శిబిరం శుక్రవారం నిపుణుల పర్యవేక్షణలో వేసవి ఈత శిక్షణా తరగతులు నిర్వహించారు. బాల బాలికలతో పాటు వారి తల్లితండ్రులు కూడా ఎంతో ఉత్సాహంగా శిక్షణ పొందుతున్నారు.

తపస్వికి సన్మానం

ప్రజాశక్తి - తిరువూరు : ఇటీవల విడుదలైన పది ఫలితాలలో 568 మార్కులు పొంది మండలంలో ప్రభుత్వ పాఠ శాలల విభాగంలో ప్రథమ స్థానంలో నిల్చిన తిరువూరు.జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, విద్యార్థిని కె.తపస్విని రిసోర్స్ పర్సన్ ఎం.రాం ప్రదీప్ శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఆమె మంచి స్థాయికి చేరుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.

విద్యార్థులకు అభినందన

ప్రజాశక్తి - తిరువూరు : పదో తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన తిరువూరు సిద్ధార్థ పాఠశాలకు చెందిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ఉపా ధ్యాయులు ఘనంగా శుక్రవారం సన్మానించారు. ఎన్.లీలా కుమార్ 584, అర్.జశ్విత లీన 580 మార్కులు సాధించి నియోజవర్గ స్థాయిలో తమ పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకొచ్చినట్లు కరస్పాండెంట్ ఉప్పలపాటి చక్రపాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యయులు పాల్గొన్నారు.

మట్టి నమూనా సేకరణ

ప్రజాశక్తి - విస్సన్నపేట : వ్యవసాయ శాఖ కమిషనర్ ఆదేశానుసారం ఇప్పటివరకు విసన్నపేట మండలంలో ఇప్పటివరకు 620 మట్టి నమూనాలు సేకరించారు. ఈ మట్టి నమూనాల సేకరణ ఈనెల 30వ తారీకు వరకు సేకరిస్తున్నట్లు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కె.శశికళ అన్నారు. మట్టి నమూనా సేకరణ చేసుకొని సాయిల్ హెల్త్ కార్డులో సూచించిన మేరకు ఎరువులు వాడుకొని తద్వారా లాభసాటి వ్యవసాయం చేసుకోవాలని ఆమె కోరారు.

ఉగ్రదాడులపై నిరసనలు

ప్రజాశక్తి - విజయవాడ : ఉగ్రవాదంపై భారతీయులందరూ ఐక్యంగా పోరాడాలని, పహల్గాం ఉగ్రవాదుల ఘటనను నిరశిస్తూ సిపిఎం కొవ్వొత్తుల నిరసన కార్యక్రమం కృష్ణలంక సత్యంగారి హోటల్ సెంటర్‌లో శుక్రవారం జరిగింది. ఉగ్రవాదం నశించాలని, ఉగ్రవాదాన్ని నిలువరించడంలో విఫలమయిన బిజెపి ప్రభుత్వం అని, వర్ధిల్లాలి మతసామరస్యం అంటూ నాయకులు, కార్యకర్తలు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ దేశ సమగ్రత,సమైఖ్యత కోసం మతాలకతీతంగా భారతీయులందరూ ఉగ్రవాదంపై పోరాడాలని పిలుపునిచ్చారు. పహల్గాం ఉగ్రవాదుల చర్యను పసిగట్టడంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విఫలం అయ్యిందని దుయ్యబట్టారు. కాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదుల కాల్పులు జరిపి 28 మంది యాత్రికులు, స్థానిక ప్రజలను అత్యంత దారుణంగా చంపారని పేర్కొన్నారు. ఈ ఘటనను దేశ యావత్తు ఖండించాలని కోరారు. టువంటి దారుణమైన, ఘోరమైన ఘటన పట్ల కేంద్ర ప్రభుత్వం వేగంగా స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తూర్పు నగర కార్యదర్శి పుప్పాల కష్ణ, నగర కార్యదర్శి వర్గ సభ్యులు బి చిన్నారావు, కోరాడ రమణ, టి.చంద్ర శేఖర్, నగర నాయకులు నాగేశ్వరరావు, వరప్రసాద్, గురుమూర్తి, కె.కుమారి తదితరులు పాల్గొన్నారు. **విసన్నపేట :** జమ్మూ కాశ్మీర్ పర్యాటకులపై దాడినీ ఖండిస్తూ విస్సన్నపేటలోని స్థానిక అంబేద్కర్ సర్కిల్లో సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం కొవ్వొత్తులతో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు పట్టణ కార్యదర్శి మేకల జ్ఞాన రత్నం, సిఐటియు మండల అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు, తాపీ వర్కర్ సీనియర్ మండల అధ్యక్షులు మరిపోయిన అప్పారావు, సెక్రెటరీ శ్రీనివాసరావు, షేక్ బాషా మురళి, లాజరు మేఘన, తాత్విక వినుకొండ శ్రీనివాసరావు టాటా ఏసీ వర్కర్స్ యూనియన్ సెక్రటరీ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు. **విజయవాడ :** కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాద మారణకాండను నిరసిస్తూ యుటిఎఫ్ జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం కొవ్వొత్తులు వెలిగించి నిరసన ప్రదర్శన చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయం నుండి ఎంబివికె మీదుగా బీసెంట్ రోడ్డు వరకు నిరసన ప్రదర్శన

విజయవాడ కృష్ణలంకలో కొవ్వొత్తుల ప్రదర్శన

జరిగింది. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, ఎ.సుందరయ్య మాట్లాడుతూ దేశంలో ఉగ్రవాదాన్ని భారతీయులందరూ ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.పహల్గాం ఘటనను యుటిఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. మృతులకు సంతాపం తెలుపుతూ గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి.లీల, జిల్లా కార్యదర్శి డి.హరిప్రసాద్, రాష్ట్ర ప్రచురణల కమిటీ సభ్యుడు ఎ.గోపాలకృష్ణ, రాష్ట్ర కౌన్సిలర్ ఎ.అనంత్ కుమార్, పూర్వ జిల్లా కార్యదర్శి డాక్టర్ ఎం.శ్రీనివాసరావు , ఎం. రత్న కమల్‌బాబు తదితరులు పాల్గొన్నారు. **విజయవాడ అర్బన్ :** జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రదాడిని ముస్లీం జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు ఖండించారు. శుక్రవారం ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ దోషులను కఠినంగా శిక్షించాలని చేతికి నల్ల రిబ్బన్ కట్టుకుని నిరసన తెలుపుతూ నమాజ్‌లో పాల్గొన్నారు. లబ్బీపేట మసీదు వద్ద శాంతి ర్యాలీ నిర్వహించారు. పాకిస్తాన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. **ఇబ్రహీంపట్నం :** కొండపల్లి బ్యాంక్ సెంటర్‌లో ముస్లిములు ర్యాలీ నిర్వహించారు. దాడుల్లో మృతులకు నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. జనసేన ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. **తిరువూరు :** కాశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడడిలో మృతిచెందిన వారికి సిపిఎం నాయకులు, కార్యకర్తలు, సానుభూతి పరులు తిరువూరు బోసుబొమ్మ సెంటర్ లో కొవ్వొ త్తులతో నిరసన ప్రదర్శనతో నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకల నాగేంద్రప్రసాద్, నాయకులు గుళ్లపల్లి వెంకటరత్నం, పంతంగి శ్రీనివాసరావు, బి. వెంకటేశ్వరరావు, ఏ. రవి, పి.తులసీరాణి, ఎకృష్ణ సత్తార్,

లబ్బీపేట మసీదు వద్ద శాంతి ర్యాలీ

తిరువూరులో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

ఇబ్రహీంపట్నంలో...

మస్తాన్, పి.శీనయ్య, తిరువూరు రచయితల సంఘం అధ్యక్షులు రఘునందన్, వర్ధిల్లాలని నినాదాలు చేశారు. తిరువూరులో జామియా మస్జిద్ ఎదురుగా జాతీయ జెండాలతో ముస్లింల భారీ ప్రదర్శన చేశారు. జనసేన ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ప్రదర్శన చేశారు **వత్సవాయి :** దబ్బాకు పల్లి గ్రామస్తులు రెండు నిమిషాలు మౌనం పాటించి కొవ్వొత్తుల నిరసన తెలిపారు. **విసన్నపేట :** జమ్మూ కాశ్మీర్లో పాకిస్తాన్ ప్రేరిత ఉగ్రవాద దాడుల్లో మృతులకు విస్సన్నపేటలో ముస్లింలు నివాళులర్పించారు. నల్ల బ్యాడ్జీలు ధరించి శుక్రవారం నమాజుల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థన నిర్వహించి మృతుల కుటుంబ సభ్యులకు సంఘీభావం తెలిపారు. క్షతగాత్రులు త్వరతగతిన కోలుకోవాలని ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో విసన్నపేట జామియా మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ జానీ,ఉపాధ్యక్షుడు షేక్ యాసిన్, కార్యదర్శి సయ్యద్ అక్రమ్, కోశాధికారి షేక్ నాగూర్ భాష కమిటీ సభ్యులు పలువురు ముస్లింలు పాల్గొన్నారు.

మలేరియా నివారణపై అవగాహన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా శుక్రవారం దోమల పుట్టకుండా, కుట్టకుండా నిర్మూలిద్దాం మలేరియా వ్యాధి సోకకుండా కట్టడి చేద్దాం అంటూ వైద్య ఆరోగ్య సిబ్బంది, జగ్గయ్యపేట పురపాలక సంఘం సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలో కాకాని నగర్‌లో గాంధీ బొమ్మ సెంటర్‌లో ఏర్పాటుచేసిన 'మలేరియా అంతం మనతోనే' అనే కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి తిరుగుతూ మలేరియాపై అవగాహన కరపత్రాలను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ప్రజలకు శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకష్ణ, మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్, కన్నెబోయిన రామలక్ష్మి, సామినేని మనోహర్, సంగెపు బుజ్జిబాబు, గింజుపల్లి వెంకట్రావు, ఇర్రి నరసింహారావు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** డాక్టర్ ఫారహీన్, ఎంపిడిఒ సునీత శర్మ, ఇఒపిఆర్‌డి అనిల్ కుమార్, సిబ్బంది మలేరియా దినోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు. గుంటుపల్లి గ్రామంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గ్రామ సర్పంచ్ భూక్యా కవిత అధ్యక్షతన ర్యాలీ నిర్వహించి, మలేరియా ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పైన కరపత్రాలు పంచారు. కార్యక్రమంలో పశుశాఖ జాయింట్ డైరెక్టర్, పంచాయితీ కార్యదర్శి, గ్రామ ప్రజలు, సచివాలయ సిబ్బంది, అందరూ లైన్ డిపార్టుమెంట్ల సిబ్బంది, మెడికల్ డిపార్ట్మెంట్ సిబ్బంది, పశుశాఖ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు, ఎస్.హెచ్.జి.మెంబర్లు పాల్గొన్నారు. **విస్సన్నపేట :** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా విసన్నపేట స్థానిక బిజెఆర్ నగర్‌లో దోమల మందు పిచికారి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు ఎంపిటిసి గద్దల మల్లయ్య పాల్గొన్నారు. **కంచికచర్ల :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని కొనసాగించుకోవచ్చని కంచికచర్ల ఎంపిడిఒ బిఎం లక్ష్మీ కుమారి అన్నారు. శుక్రవారం పట్టణంలో ప్రపంచ మలేరియా దినోత్సవ అవగాహన ర్యాలీలో వైద్య ఆరోగ్య సిబ్బందితో కలిసి ఎంపిడిఒ లక్ష్మీ కుమారి పాల్గొని ప్రజలకు మలేరియాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ వైద్యురాలు డాక్టర్ మధురమ, హెల్త్ సూపర్వైజర్ రాఘవేంద్రరావు, హెల్త్ విజిటర్ సౌరీలమ్మ, విష్ణువర్ధన్ రావు, ఏఎన్‌ఎంలు హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. **నందిగామ :** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నందిగామలో నిర్వహించారు. మునిసిపల్ కమిషనర్ ఇవి రమణ బాబు ఆధ్వర్యంలో 1వ వార్డు అనాసాగారం, ఆర్.సి.ఎం చర్చ్ బజార్, 9వ వార్డు ముక్కపాటి కాలనీ కమ్యూనిటీ హాల్ దగ్గర ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ శ్రీకాంత్, సత్యవతి, ఇన్‌చార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ గురునాథం, సచివాలయ సిబ్బంది, ఆషా వర్కర్లు, స్థానిక నాయకులూ పాల్గొన్నారు. **వన్‌టౌన్ :** ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం భాగంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రచార ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. 50వ డివిజన్ కార్పొరేటర్ బోయ సత్యబాబు గొల్లపాలెం గట్టులో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్, ఎఎంఒహెచ్.అన్నపూర్ణ, డివిజన్ శానీటరీ ఇన్‌స్పెక్టర్ రవిశంకర్, సచివాలయం హెల్త్ సెక్రటరీ ఆశ, ఎఎన్ఎం మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. **వత్సవాయి :** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా దోమల పుట్టకుండా, కుట్టకుండా నిర్మూలిద్దాం మలేరియా వ్యాధి సోకకుండా కట్టడి చేద్దాం అంటూ వైద్య ఆరోగ్య సిబ్బందితో వత్సవాయిలో ర్యాలీ

వన్‌టౌన్‌లో మలేరియా నివారణపై కరపత్రాలు పంచుతూ అవగాహన కల్పిస్తున్న సిపిఎం కార్పొరేటర్ సత్యబాబు

నిర్వహించారు. గాంధీ బొమ్మ సెంటర్లో ఏర్పాటుచేసిన 'మలేరియా అంతం మనతోనే' అనే కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరుగుతూ మలేరియాపై అవగాహన కరపత్రాలను, స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ప్రజలకు అందజేశారు. **చందర్లపాడు :** మలేరియా ఎలా వ్యాపిస్తుందో ముప్పాళ్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం.సాయిరాం ప్రజలు అవగాహన కల్పించారు. డ్రైనేజీలను బాగు చేసుకుని వర్షాకాలంలో వర్షం నీరు వెళ్లేలా చేసుకోవాలన్నారు. **మైలవరం :** గ్రామాలను ఆరోగ్యవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలని జిల్లా పంచాయతీ అధికారిని లావణ్య కుమారి అన్నారు. ప్రపంచ మలేరియా డే ని పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని పుల్లూరులో ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో పాల్గొన్నారు. **రెడ్డిగూడెం :** మండల అబివృద్ధి అధికారి ఆధ్యర్యంలో, ప్రపంచ మలేరియా దినోత్సవం, డ్రైడే ఫ్రైడే కార్యక్రమం జరిగింది. మలేరియ దినోత్సవ ర్యాలీ, ఇంటింటికి తిరిగి, దోమల ద్వారా వచ్చే వ్యాధులు గురించి, పరిసరాల పరిశుభ్రత గురించి, ప్రజలకు వివరించారు. దోమతెరలు వాడమని, కిటికీలకు, తలుపులకు దోమలు రాకుండా సన్నని మెష్ పెట్టుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో రెడ్డిగూడెం సర్పంచ్ మల్లాది. రాణి, ఎంపిడిఒ టికెవి.రమణ, టిడిపి మండల అధ్యక్షుడు ఎం.నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ప్రజలకు జవాబుదారీగా ఉండాలి : కొల్లు

వినతులు స్వీకరిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): రాష్ట్ర అభివద్ధి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా జవాబుదారీగా ఉండాలన్నదే లక్ష్యంగా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి మంత్రి నగరంలోని జెఔెందావనం థియేటర్ వద్ద గల పార్టీ కార్యాలయంలో ప్రజాదర్బార్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రజల మధ్యనే ఉంటూ ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించి అర్జీలు స్వీకరించి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తూ వారికి అండగా నిలబడుతున్నామన్నారు.ఇదొక నిరంతర ప్రక్రియ అని క్షేత్రస్థాయిలో వాస్తవ విషయాలు ఏమిటో తెలుసుకునేందుకు ఎంతో చక్కటి వేదిక అన్నారు. ప్రస్తుతం మచిలీపట్నం నియోజకవర్గానికి చెందిన ప్రజల నుండి 200 అర్జీలు స్వీకరించామని వాటిని వచ్చే వారంలోగా పరిష్కరించడానికి శాయశక్తుల కషి చేస్తామన్నారు.ఇది మంచి ప్రభుత్వమని పెంచిన పింఛను 4వేల రూపాయలను 64 లక్షల మంది లబ్ధిదారులకు అందజేస్తున్నామన్నారు.అలాగే 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్నామని, ఇళ్ల సమస్య లేకుండా తీరుస్తున్నామని, గుంతలు లేని రహదారులను నిర్మించామన్నారు. మరో 90 వేల కొత్త పింఛన్లను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని త్వరలో వాటి పంపిణీకి చర్యలు తీసుకుంటామన్నారు. భర్త చనిపోతే భార్యకు వెంటనే పింఛను ఇచ్చేందుకు అన్ని సదుపాయాలు కల్పించామన్నారు ప్రజలు వాస్తవ పరిస్థితులను తెలుసుకొని తమ ప్రభుత్వానికి సహకరించాలన్నారు మరోవైపు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పనులు, అమరావతి రాజధాని అభివద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.భారత ప్రధానమంత్రి చేతుల మీదుగా వచ్చే మే నెల 2 వ తేదీన అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అన్ని మంచి కార్యక్రమాల్లో ప్రజలు కూడా భాగస్వాములు కావాలన్నారు.ముఖ్యంగా పి ౦4 ద్వారా పేదరికం లేని సమాజం నిర్మాణమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కషి చేస్తున్నారన్నారు. నిధులకు ఇబ్బంది ఉన్నప్పటికీ అవకాశం ఉన్నంతవరకు నిధులు సమకూర్చుకొని పలు అభివద్ధి సంక్షేమ పనులు చేపడుతున్నామన్నారు. ప్రజల నుండి వచ్చే అర్జీలలో ముఖ్యంగా జి ప్లస్ త్రీ ఇల్లు సంబంధించి నానా అవస్థలు పడుతున్నారని, వాటికి సంబంధించిన సమస్యలతో పాటు ఇళ్లస్థలాలు కావాలని కోరుతూ అర్జీలు ఎక్కువగా వచ్చాయన్నారు. గ్రామాల్లో 90 శాతం రహదారులను మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద పూర్తి చేశామని మిగిలిన పనులను కూడా మౌలిక వసతుల నివేదికలు తెప్పించుకొని దశల వారీగా పూర్తి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రితోపాటు మచిలీపట్నం మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ కుంచె నాని, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు స్థానిక నాయకులు ఇలియాస్ బాష తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా వర్సిటీకి అవార్డు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: కృష్ణా విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మక ఇండియా ఉన్నత విద్యా అవార్డ్ సాధించింది. దేశ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో పనితీరు ఆధారంగా కృష్ణా విశ్వవిద్యాలయం మూడో స్థానంలో నిలిచింది. ఎడ్యుకేషన్ వరల్డ్ ఆధ్వర్యములో శుక్రవారం న్యూ ఢిల్లీ లోని హోటల్ గ్రాండ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు సభ్యులు జతీన్ పరాంజపే చేతుల మీదుగా కృష్ణా విశ్వవిద్యాలయం రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు అవార్డ్ అందుకున్నారు. తొలుత శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత దేశం సాధిస్తున్న విజయాలు, పొందుతున్న ఫలితాలపై కృష్ణా విశ్వవిద్యాలయం రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు ప్రసంగించారు. దేశాన్ని విడిచి విదేశాలకు వెళ్లిన పరిస్థితుల నుండి స్వదేశానికి తిరిగి వస్తున్న మేధావి వర్గం పూర్తి స్థాయిలో దేశాభివృద్ధి కోసం పనిచేయడం అవసరమన్నారు.

జడ్జిని కలిసిన కలెక్టర్

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: ఒకరు ప్రోటోకాల్ రీత్యా జిల్లాకు మెజిస్ట్రేట్, మరొకరు కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తిగా ఇటీవల బాధ్యత స్వీకరించారు. వీరిద్దరు స్నేహపూర్వకంగా కలుసుకొని జిల్లాను అన్నింటిలో అగ్రగామిగా నిలపాలని తీసుకున్న దృఢ సంకల్పానికి జిల్లా కోర్టు వేదికైంది. కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన జి.గోపిని శుక్రవారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా కోర్టులో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

30న ఉయ్యూరులో జాబ్‌మేళా

ప్రజాశక్తి-ఉయ్యూరు

నైపుణ్యాల అభివృద్ధి, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 30వ బుధవారం ఉదయం తొమ్మిది గంటలకు ఉయ్యూరులోని ఏజీ అండ్ ఎస్ జి సిద్ధార్ధ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కలెక్టర్ డికె బాలాజీ తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఎమ్ఎస్ఎన్ ల్యాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్, ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రింగిల్ ఐటి వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్, కురాకు ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, ఎమ్ఆర్ఎఫ్ లిమిటెడ్, సుధీర్ టింబర్స్ ప్రైవేట్ లిమిటెడ్, ముత్తూట్ మనీ లిమిటెడ్, భారత్ ఫైనాన్సియల్ ఇంక్లూజన్ లిమిటెడ్, మెడ్ప్లస్ హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, పేటిఎమ్, శివ్ పార్వతి ఎంటర్ప్రైజెస్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని ఉపాధి అధికారి విక్టర్ బాబు, నైపుణ్యాభివృద్ధి అధికారి నరేష్‌కుమార్ తెలిపారు. అభ్యర్థులు ముందుగా https://naipunyam.ap.gov.in/user-registration లింక్ ద్వారా తమ పూర్తి వివరాలతో రిజిష్టర్ చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 96187 13243, 88851 59008, 7981368429 నంబర్లను సంప్రదించాలని కోరారు.

విద్యార్థులకు సన్మానం

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం పట్టణంలోని ఎస్సీ కాలనీలోని అంబేద్కర్ భవన్‌లో శుక్రవారం పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ సాధించిన విద్యార్థులకు దళిత నాయకులు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. హైకోర్టు న్యాయవాది తోమాంద్రు విజయ సారధి, మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి దేవరపల్లి విక్టర్‌బాబు సౌజన్యంతో సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నిడమర్తి సౌజన్య మాట్లాడుతూ పదోవ తరగతి ఫలితాలు ప్రతి విద్యార్థి జీవితానికి తొలి మెట్టు అని వారి ప్రతిభకు ఈ ఫలితాలు మధుర జ్ఞాపకం అన్నారు. ఈ కార్యక్రమంలో నిడమర్తి నాగేశ్వరరావు, దేవరపల్లి యేసుబాబు, రాబర్ట్ జాన్సన్, వల్లూరి చక్రవర్తి పాల్గొన్నారు.

మెరిట్ విద్యార్థులను సన్మానిస్తున్న నాయకులు

విద్యార్థులకు మెమెంటోలు అందజేత

ప్రజాశక్తి-మోపిదేవి: విద్యార్థుల ప్రతిభకు మార్కులే కొలమానం కాదని, క్రమశిక్షణ సంస్కారంతో కూడిన విద్య వారి అభ్యున్నతికి తోడ్పడతాయని మోపిదేవి జడ్పిటిసి సభ్యులు మెడబలిమి మల్లికార్జునరావు పేర్కొన్నారు. మండల కేంద్రమైన మోపిదేవిలో గల జిల్లా పరిషత్ హైస్కూల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పోలవరపు జయంతి అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యను అభ్యసించిన ముగ్గురు విద్యార్థులు మండల స్థాయిలో మొదటి మూడు స్థానాలు కైవసం చేసుకున్నారు. వారితో పాటు పాఠశాలలో 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులను మల్లికార్జునరావు, పోలవరపు జయంతి లు గోల్డ్ మెడల్, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. పాఠశాలలో 117 మంది పరీక్షలకు హాజరు కాగా 93 మంది ఉత్తీర్ణులు అయినట్లు హెచ్ఎం జయంతి తెలిపారు. మోపిదేవి కాలనీకి చెందిన బ్యూల 581 మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానం డివిజన్ స్థాయిలో నాలుగవ స్థానంలో నిలిచింది. బొబ్బర్లంక గ్రామానికి చెందిన నాగ శివజ్యోతి 578 మార్కులతో ద్వితీయ స్థానం, నాగాయతిప్ప గ్రామానికి చెందిన చేతన సౌమ్య 572 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచారు. మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులకు మూడు లక్షల తన సొంత నిధులతో బంగారపు చైన్లు ఇవ్వనున్నట్లు జడ్పిటిసి సభ్యులు మల్లికార్జునరావు ప్రకటించారు.

నాయీ బ్రాహ్మణుల హర్షం

ప్రజాశక్తి-అవనిగడ్డ: రాష్ట్ర ప్రభుత్వం తమ గౌరవ వేతనం పెంచటం పట్ల నాయీ బ్రాహ్మణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో పని చేసే నాయీ బ్రాహ్మణులు శుక్రవారం అవనిగడ్డలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాదును కలిసి ఘనంగా సత్కరించారు. రాష్ట్ర ప్రభుత్వానికి కతజ్ఞతలు తెలియచేస్తూ ఎమ్మెల్యే బుద్ధప్రసాదుకు, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్‌ను సన్మానించారు. టిడిపి సీనియర్ నాయకులు రావి నాగేశ్వరావును ఆయన నివాసంలో కలిశారు. ఈ కార్యక్రమంలో నారేపాలెం శ్రీనివాసరావు, మోపిదేవి బాలభాస్కరరావు, ముక్కోల్లు హనుమంతరావు, బన్నరావూరి శ్రీకాంత్, మోపిదేవి రాంబాబు, మోపిదేవి వాసు తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: మచిలీపట్నం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో దూర ప్రాంతాల నుంచి వచ్చే రోగులకు, స్థానికులకు ప్రతినిత్యం మజ్జిగ పంపిణీ నిర్వహిస్తున్నారు. శుక్రవారం కంటి వైద్య నిపుణులు డాక్టర్ భానుమూర్తి తన తండ్రి జి.రాజగోపాల్ జ్ఞాపకార్థం ఆస్పత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ హోదాలో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన వైద్యశాల పర్యవేక్షణ అధికారి డాక్టర్ ఆశాలత, ఉప పర్యవేక్షణ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 7 నుంచి 9.30 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి గోవిందరావు తెలిపారు. చల్లస్తా సెంటర్, చమ్మనగిరిపేట, బలరాముని పేట ఏరియాలకు విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు. **ఉయ్యూరు:** కాటూరు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా శనివారం కాటూరు, కడవకొల్లు, వీరవల్లి, పొట్లపాడు, కలవపాముల, రాజుపేట గ్రామాలలో ఉదయం 6 నుండి 9 గంటల వరకు, పెద ఓగిరాల సబ్‌స్టేషన్ పరిధిలో గల చినఓగిరాల ఫీడరుపై చెట్ల తొలగింపు, మరమ్మతుల కారణంగా ఉదయం 7 నుండి 10 గంటల వరకు చినఓగిరాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ కృష్ణనాయక్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి

ఉపాధి కార్మికుల సమస్యలు తెలుసుకున్న వ్యకాస నాయకులు

ప్రజాశక్తి-మొవ్వ: ఉపాధి హామీ కార్మికులకు వేసవి కాలంలో దినసరి వేతనంతో సమ్మర్ అలవెన్సులు కలిపి ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు డిమాండ్ చేశారు. శుక్రవారం చినముత్తేవి గ్రామంలో ఉపాధి హామీ పనులు పరిశీలించి కార్మికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని ప్రదేశాల్లో మెడికల్ కిట్లు, మంచినీరు, షామియానా ప్రతిరోజు అందుబాటులో ఉంచాలని, వ్యవసాయంలో యంత్రాల వినియోగం వల్ల కార్మికులకు పని తగ్గినందున ఉపాధి హామీలో పని దినాలు 200 రోజులకు పెంచాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బసవయ్య, రాంబాబు, శ్రీనివాసు, వసంతరావు పాల్గొన్నారు. **కంకిపాడు:** కంకిపాడు మండలం చలివేంద్రపాలెం గ్రామంలో ఉపాధి పనులు నిర్వహిస్తున్న కార్మికుల సమస్యలను వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు నరేష్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుమారు నాలుగు నెలల నుంచి ఉపాధి హామీ డబ్బులు చెల్లించకపోవడం చాలా దారుణమని, బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే కార్మికులకు పనిచేసే సమయంలో మంచినీళ్ళు, మజ్జిగ ప్యాకెట్లు సరఫరా చేయాలని అధికారులను కోరారు. **మోపిదేవి:** మండలం పరిధిలోని మోపిదేవి లంక గ్రామంలో ఉపాధి హామీ కార్మికులను శుక్రవారం మోపిదేవి మండల సిపిఎం కార్యదర్శి సిరివెళ్ల రాజశేఖర్ కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి కల్పించాల్సిన వసతులపై ఈ సందర్భంగా ఆరా తీశారు ఎండ వేడిమి ఎక్కువగా ఉండడంతో ఉదయం చల్లని వేళల్లోనే పని ముగించుకుని ఇళ్లకు చేరేలా సహకరించాలని ఫీల్డ్ మేట్లకు విజ్ఞప్తి చేశారు.

మొవ్వలో...

మోపిదేవిలో...

విద్యార్థులను సన్మానిస్తున్న సామినేని

విద్యార్థులకు అభినందన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాలలో పట్టణంలోని తపోవన్ స్కూల్ విద్యార్థులు టౌన్ ఫస్ట్ సాధించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను పట్టణంలోని ఆయన స్వగృహంలో విద్యార్థులను అభినందించారు. ఆర్ నవతేజ (594), జి సాయి లక్ష్మణ్ నాయక్ (594), టౌన్ సెకండ్ ర్యాంక్ డి స్నేహిత (593), %ూ\%.షబ్నం (590) మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. అనంతరం ఉదయభాను మాట్లాడుతూ ఉపాధ్యాయులు క్రమశిక్షణతో కూడిన బోధన, విద్యార్థుల కషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఈ విజయానికి కారణమని అన్నారు. రానున్న రోజుల్లో విద్యార్థులు మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీస్ రూల్స్‌పై దృష్టి సారించాలి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రాష్ట్రంలో ప్రభుత్వ, పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు ప్రయోజనం చేకూర్చేలా ఉమ్మడి సర్వీసు రూల్స్ ఏర్పాటు చేసి అమలు చేసేలా చారిత్రాత్మక ఉత్తర్వులను విడుదల చేయాలని పిఆర్టియు మాతృసంఘ తెలంగాణ నాయకులు, తెలంగాణ శాసన మండలి మాజీ సభ్యులు బి.మోహన్ రెడ్డి, డెమొక్రటిక్ పిఆర్టియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి.శ్రీను ప్రధాన కార్యదర్శి పి.వెంకటేశ్వరరావు తెలంగాణ పిఆర్‌టియు మాజీ అధ్యక్షులు పి.వెంకటరెడ్డి శుక్రవారం ఉదయం విజయవాడ వెలగపూడి సెక్రటేరియట్‌లో ముఖ్యమంత్రిని వారి కార్యాలయం లో కలిసి విజ్ఞప్తి చేశారు. మోహన్ రెడ్డి మాట్లాడుతూ గతం లో చంద్రబాబు నాయుడు హయాంలో జి.ఓ,నెం.505,. 538, సాధించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వేలాది మంది ఉపాధ్యాయులకు ఉద్యోగోన్నతులు కల్పించామని అన్నారు. డెమొక్రటిక్ పి.ఆర్ టి.యు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డా. డి.శ్రీను మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల పాత బకాయిల్లో రూ.7100 కోట్లు చెల్లించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ పెండింగ్ డి.ఎ, ల చెల్లింపుకు నూతన పిఆర్సి ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. సిఎం సానుకూలంగా సానుకూల స్పందించినట్లు డి.శ్రీను తెలిపారు.

టాలెంట్ హైస్కూల్లో కరాటే తరగతులు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీలో తమ పిల్లల కొరకు కరాటే మీద ఆసక్తి కలవారు టాలెంట్ హైస్కూల్‌లో సంప్రదించొచ్చని నిర్వాహకులు తెలిపారు. ప్రతి మంగళవారం, గురువారం ఉదయం 6:30 నుంచి టాలెంట్ హైస్కూల్‌లో కరాటే క్లాసులు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సమ్మర్ కరాటే క్లాసుల్లో పాసైన వారికి సర్టిఫికెట్స్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు టాలెంట్ హైస్కూల్ ఆఫీసులో లేదా ఫోన్ నెంబర్ 92474 70006 సంప్రదించొచ్చని, టాలెంట్ హైస్కూల్ కరెస్పాండెంట్ ప్రసాద్ తెలిపారు.

మెడికల్ షాపుల తనిఖీపై వివాదం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణంలో మెయిన్ రోడ్ లో ఉన్న సీతారామ మెడికల్ ఎంపోరియం మెడికల్ షాపులపై డ్రగ్స్ అధికారులు, విజిలెన్స్ అధికారులతో ఆకస్మిక సోదాలు నిర్వహించారు. దాంతో పట్టణంలో ఉన్న మెడికల్ షాపుల అసోసియేషన్ యజమానులు కొందరు ఆ సమాచారం తెలుసుకుని నందిగామలో ఉన్న మెడికల్ షాప్ యాజమాన్యం మొత్తం కలిసి మెయిన్ రోడ్‌లో ఉన్న సీతారామ మెడికల్ షాపుపై దాడులు నిర్వహిస్తున్న అధికారులను అడ్డుకున్నారు. తనిఖీ చేస్తున్న అధికారుల దగ్గరికి వచ్చి వెంటనే వెళ్ళిపోవాలని హెచ్చరికలు జారీ చేశారు. ఎప్పుడూ వందలాది మందికి వినియోగదారులతో ఎప్పుడు రద్దీగా ఉండే కీలక సీతారామ మెడికల్ షాపు లక్ష్యంగా చేసుకుని ఈ బందం సోదాలు నిర్వహించడం వ్యాపార వర్గాల్లో చర్చనీయాంశమైంది. చాలాసేపు మెడికల్ షాపులో డ్రగ్స్ అధికారులకు, పట్టణ అధ్యక్షులు రాము వాగ్వాదం చోటు చేసుకుంది. అధికారులు లంచం అడిగారని లంచం ఇస్తే ఏదైనా అమ్మవచ్చా అని అధికారులను నిలదీశారు. లంచం అడిగినట్టు తమ దగ్గర రికార్డింగ్‌లు ఉన్నాయని ఏచూరి రాము ఆరోపించారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌పై విరుచుకపడ్డ టౌన్ అధ్యక్షుడు ఔషధ నియంత్రణ అధికారులపై, డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌పై మెడికల్ అసోసియేషన్ నందిగామ టౌన్ అధ్యక్షుడు చతుర్వేదుల రమేష్ విరుచుకపడ్డారు. మెడికల్ నందిగామ అసోసియేషన్ తరపున హెచ్చరికలు జారీ చేశారు. పోలీసులు రక్షణతో బయటపడ్డ ఔషధ నియంత్రణ అధికారులు నందిగామ పట్టణంలోని మెడికల్ షాపుల్లో శుక్రవారం నాడు తనిఖీలకు వచ్చిన ఔషద నియంత్రణ శాఖ అధికారులు, లీగల్ టీం అధికారులపై మెడికల్ షాపుల యజమానులు చాంబర్ అఫ్ కామర్స్ ప్రతినిధులతో కలిసి ఎదురుదాడికి దిగారు. నందిగామ పట్టణ టిడిపి అధ్యక్షుడు చాంబర్ అధ్యక్షుడిగా ఉన్న ఏచూరి రాము మెడికల్ షాపుల యజమానులకు అనుకూలంగా నిలిచి అధికారులపై ఎదురుదాడి చేశారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సురేష్ నెలవారీగా తీసుకునే మామూళ్లు చాలక అదనంగా డిమాండ్ చేస్తున్నారని మామూళ్ల అడిగినంత ఇవ్వకపోతే ఈగల్ టీం సిబ్బందిని పంపి తనిఖీల పేరుతో కేసులు రాసి ఇబ్బందులు పెడుతున్నట్లు మెడికల్ షాపుల యజమానులు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సురేష్‌పై విరుచుకుపడ్డారు. నందిగామ పట్టణ సిఐ వైవియల్ నాయుడు అక్కడకు చేరుకుని ఔషధ నియంత్రణ అధికారులకు అండగా నిలిచి గొడవ జరగకుండా చర్యలు తీసుకున్నారు.

పోలీసుల సమక్షంలో తనిఖీలు చేస్తున్న డ్రగ్స్ అధికారులు

ఎస్‌సి కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తులు

ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలోని అన్ని గ్రామాల్లో షెడ్యూల్ కులాల వారికి జిల్లా షెడ్యూల్ కులాల సేవా సహకార సంఘం నుంచి రుణాలు పొందేందుకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎంపిడిఒ జి.శ్రీను తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారికి మే 10వ తేదీ తుది గడువు అని తెలిపారు. మండలంలో అనిగండ్లపాడు కెనరా బ్యాంకు-6, నవాబుపేట సప్తగిరి గ్రామీణ బ్యాంకు-6, పెనుగంచిప్రోలు కెడిసిసి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా-5, పెనుగంచిప్రోలు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా-5, కొనకంచి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా-5 మొత్తం 32 మందికి బ్యాంకుల వారీగా ఇచ్చేందుకు టార్గెట్ ఇచ్చినట్లు తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

ఉపాధి హామీ బకాయిలు చెల్లించకుంటే ఆందోళన

ప్రజాశక్తి - విస్సన్నపేట : ఉపాధి హామీ పెండింగ్ బిల్లు బకాయిలు వెంటనే విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు విస్సంపల్లి నాగరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విస్సన్నపేట మండలం చంద్రుపట్లలో ఉపాధి హామీ పని ప్రాంతంలో ఉపాధి కార్మికులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విడుదల చేయాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని 13 వారాలు పైగా కార్మికులకు వేతనాలు బకాయిలు ఉన్నాయని గత నాలుగు రోజుల నుండి బకాయిలు వేస్తున్నారని చెప్పడమే గాని ఇప్పటివరకు కార్మికుల ఖాతాల్లో బకాయిలు జమ కాలేదని ఆయన అన్నారు. ప్రభుత్వం కూలీలు కనీసం ఎలా బతుకుతారు అనే కనికరం కూడా లేదని ఆయన ఎద్దేవా చేశారు. కూలీల బకాయిలు చెల్లించకపోతే ఆందోళన చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు మేట్లు పాల్గొన్నారు.

ఉపాధి కార్మికులతో మాట్లాడుతున్న నాగరాజు

పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలని ప్రచారం

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట మండలం కొండపర్వ గ్రామంలో గల ఎంపియుపి పాఠశాలను ఈ విద్యా సంవత్సరం (2025-26)నుండి ఉన్నత పాఠశాలగా మార్చారు. ఈ క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంటయ్య ఆధ్వర్యంలో గ్రామంలో గడప గడపకు వెళ్లి మన గ్రామంలో తమ పిల్లలను చేర్పించాలని గ్రామస్తులకు, తల్లిదండ్రులకు మైక్‌తో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. దీనితో పాటు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, రాజేంద్ర ప్రసాద్, విజయలక్ష్మి, నరసింహారావు, అనురాధ, సామాజిక కార్యకర్త బొట్ల శివ సత్యనారాయణ, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ మరీదు ఉమామహేశ్వరరావు, ఆశ వర్కర్ లక్ష్మి, గ్రామస్తులు రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో గురుకులందే పైచేయి

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన ఎస్ ఎస్ సి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విభాగంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థునులు పై చేయి సాధించారు. ఈ విద్యాలయంలో మల్లాది ప్రవల్లిక 572/600 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ విద్యాలయం నుంచి 82 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవగా 81 మంది ఉత్తీర్ణత సాధించారు. అలాగే ఎపి మోడల్ స్కూల్ నుంచి 59 మంది పరీక్షకు హాజరవగా 51 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇక్కడ విద్యార్థులు 545 మార్కులు సాధించారు. కూనపరాజుపర్వ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నుంచి 26మంది విద్యార్థులు పరీక్షకు హాజరవగా 19 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇక్కడ అధికంగా విద్యార్థి 508 మార్కులు సాధించారు. కుదప జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నుంచి 9 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవగా 6 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. నాగులూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నుంచి 73 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవగా 47 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు,. రెడ్డిగూడెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నుంచి 49 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవగా విద్యార్థులు 33 మంది ఉత్తీర్ణత సాధించారని ఎంఇఓ రమేష్ తెలిపారు.

వృథాగా తాగునీరు

ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలో చిట్యాల గ్రామంలో సింగవరం వెళ్లే రహదారిలో పాత బొడ్రాయి వద్ద విద్యుత్ లైన్ల కోసం వేసిన స్తంభాల వల్ల ఆ స్థానంలో ఉన్న పైపులైన్లు పగిలిపోయాయయని స్థానికులు చెబుతున్నారు. దీంతో మూడు రో జుల నుంచి నీరు వృథాగా పోతోందని ప్రజలు చెబుతున్నారు. దీంతో చిట్యాల నుండి సింగవరం వెళ్ళాలంటే వత్సవాయి, పోలంపల్లి, బోనకల్, ఖమ్మం తదితర గ్రామాల నుండి వచ్చి ప్రయాణికులు రహదారి గుండా పెనుగంచిప్రోలు శ్రీ లక్ష్మి తిరుపతమ్మ తల్లి దేవస్థానానికి వెళుంటారు. రోడ్డుపై నీళ్ల నిలబడిపోవడంతో రాకపోకలకు అంత రాయం కలుగుతుంది. ఎగువ ప్రాంతంలో ఉన్న వారికి నీళ్ల సరిపోవటం లేదు. అధికారులు స్పందించి పైపులైన్ల నిర్మాణ పనుల్ని పూర్తిచేయాలని మంచినీటి సరఫరాను యధావిధిగా కొనసాగించాలని కోరారు.

దేవానంద్ కుమార్ పునర్ ముద్రించిన గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న అనిమిరెడ్డి తదితరులు

ప్రభుత్వ కళాశాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

ప్రజాశక్తి - మైలవరం : విద్యాప్రదాత, ప్రవాస భారతీయులు డాక్టర్ లక్కిరెడ్డి హనిమిరెడ్డిని నేటితరం వారు స్ఫూర్తిగా తీసుకోవాలని డిగ్రీ కళాశాల తెలుగు ఉపాధ్యాయులు డాక్టర్ మెండ దేవానంద్ కుమార్ అన్నారు. డాక్టర్ లక్కిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం శాఖ అధ్యక్షులు డాక్టర్ మెండ దేవానంద్ కుమార్ గతంలో రచించిన వెల్వడం నుండి అమెరికా వరకు అనే జీవిత చరిత్ర గ్రంథాన్ని పునర్ ముద్రణ చేశారు. ఈ గ్రంథాన్ని డాక్టర్ అనిమిరెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అనిమిరెడ్డి జీవితంలో నుండి ఎంతో నేర్చుకోవాల్సి ఉందన్నారు. డబ్బు సంపాదించడమే పరమావధి కాకుండా సంపాదించిన దానిలో దానం చేయడం కూడా అనిమిరెడ్డిని చూసి అలవాటు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలువురు దేవానంద్ కుమార్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో అనిమిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి - చందర్లపాడు : మండలంలోని ముప్పాళ్ళ గ్రామంలో నల్లాని అయ్యన్న మెమోరియల్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయుల సమ్మేళనం (1994-1995) ఎస్ఎస్‌సి విద్యార్థుల 30 వసంతాల వేడుక ముప్పాళ్ళ జెడ్పి స్కూల్‌లో జరిగింది. మొదటగా గురువులకు సత్కారం స్కూల్ హెచ్ఎంను సన్మానించారు. ఆ బ్యాచ్‌లోని వారు కొంతమంది మరణించగా వారి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, ఈవెంట్ ప్రోగ్రామ్స్, మధ్యాహ్నం విందులు, వినోదాలు, కార్యక్రమాలు ఆటలు పాటలతో సాయంత్రం వేళ సరదాగా గడిపారు.

టైలర్ మృతికి సంతాపం

ప్రజాశక్తి - గంపలగూడెం : లింగాల గ్రామానికి చెందిన సిరి వేరు రమేష్ (35) గుండెపోటుతో మృతి చెందాడు. ఆయనకు భార్య కుమారుడు, కుమార్తె. కాక రమేష్ టైల వత్తి చేసుకుంటూ, కుటుంబాన్ని పోషించుకుంటాడు. గత రెండు రోజులుగా ఛాతి నొప్పితో బాధపడుతుండగా శుక్రవారం విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రమేష్ మతదేహాన్ని మండలం టైలర్ అసోసియేషన్ సందర్శించి, నివాళులర్పించింది.

ఉగ్రదాడిపై నిరసన ర్యాలీలు

బందరులో యుటిఎఫ్ నిరసన ప్రదర్శన

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఉగ్రవాదాన్ని ఉక్కు పాదంతో అణిచివేయాలని యుటిఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి కోనేరు సెంటర్ వరకు కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కేఏ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ శాంతికి మారు పేరు అయిన భారతదేశంలో ఇలాంటి ఉగ్రవాదుల చర్యలను తీవ్రంగా ఖండించాలన్నారు. పర్యాటకులపై ఉగ్రముఖల దాడి హేయమైన చర్యగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలోయుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి కనకారావు, అధ్యక్షులు షౌకత్ హుస్సేన్, గౌరవ అధ్యక్షులు జె.లెనిన్‌బాబు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రాజేష్, సిఐటియు జిల్లా కోశాధికారి బూర సుబ్రహ్మణ్యం, నాయకులు రాజా శ్రీధర్, ఎన్ .వెంకటేశ్వరరావు, జె.ఝాన్సి, పద్మంజలి, కె రంగనాథ్, నాగేంద్రరావు, కే.వెంకటేశ్వరరావు, గోపాలకృష్ణ, సుబ్రహ్మణ్యేశ్వరరావు, కే.జీవేంద్రరావు పాల్గొన్నారు. **మచిలీపట్నం అర్బన్:** ఉగ్రదాడులకు నిరసనగా మచిలీపట్నం ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో మచిలీపట్నం కోనేరు సెంటర్ వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదాన్ని మతానికి ముడి పెట్టవద్దని, ఏ మతము ఉగ్రవాదాన్ని, హింసను ప్రోత్సహించదని, ఇటువంటి క్లిష్ట సమయంలోనే భారతీయులందరూ కలిసికట్టుగా పోరాడాలని ముస్లిం జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. **మోపిదేవి:** మోపిదేవి ప్రధాన కూడలిలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, జనసేన మండల అధ్యక్షులు పూషడపు రత్నగోపాల్, సర్పంచ్ దిడ్ల జానకీ రాంబాబు పాల్గొన్నారు. **గన్నవరం:** ఉగ్రవాదులు జరిపిన దాడిని ఖండిస్తూ గన్నవరం సిపిఐ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శన గన్నవరం సిపిఐ కార్యాలయం నుండి వెంకటేశ్వర థియేటర్ మీదగా సీపీఐ కార్యాలయం వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పెద్దు వాసుదేవరావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముక్కామల ఉమామహేశ్వరవు, పట్టణ కార్యదర్శి కాట్రగడ్డ రామచంద్ర పాల్గొన్నారు. **కోడూరు:** కోడూరు ప్రధాన సెంటర్లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీసీ చైర్మన్ దేవన బోయిన వెంకటేశ్వరరావు, మద్రే గంగయ్య పాల్గొన్నారు. **గుడివాడ:** సిపిఎం ఆధ్వర్యంలో గుడివాడ పట్టణం నెహ్రు చౌక్‌లో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు టి. లక్ష్మణరావు, పి .రజిని, ఆర్ కొండ, అనూష, నాయకులు నీలం మురళీకృష్ణారెడ్డి, యేసుపోగు యేసయ్య, బండి శీను, బొంతు వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు. స్థానిక ఏలూరు రోడ్డులో నిర్వహించిన మానవహారంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చేకూరి జగన్, మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, రూరల్ మండలం అధ్యక్షులు వాసే మురళి, పట్టణ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు పాల్గొన్నారు. **అవనిగడ్డ:** ఉగ్రవాదం అంతానికి భారతీయులంతా ఐక్యం కావాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం బుద్ధ ప్రసాద్ ఆధ్వర్యంలో కూటమి నాయకులు విద్యార్థులతో కలిసి రాజీవ్ విగ్రహం సెంటర్లో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రాం, జనసేన జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ పాల్గొన్నారు. **మొవ్వ:** ఉగ్రదాడిని ఖండిస్తూ పెదపూడి కూడలి కూచిపూడి సెంటర్లో క్యాండిల్స్ ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. పోలన అశోక్‌కుమార్, నాడా విక్టర్ పాల్, సోమయాజుల సీతారామాంజనేయులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ దోనేపూడి వెంకట శివరామయ్య, తాత శేషుబాబు, చిమటా రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

బందరు కోనేరు సెంటర్‌లో ముస్లిం జెఏసి నిరసన

గుడివాడలో...

అవనిగడ్డలో...

ట్రాక్టర్ ప్రమాదంలో విద్యార్థి మృతి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: పదో తరగతి ఫలితాలలో ఉత్తీర్ణుడైన కుమారుడు ట్రాక్టర్ యాక్సిడెంట్ జరిగి కళ్ళముందే విగతజీవిగా మారడంతో ఆ తల్లిదండ్రులు కన్నీటిపర్యాంతమయ్యారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదాయలు అలముకున్నాయి. మచిలీపట్నం మండలం బుద్దాలపాలెం గ్రామానికి చెందిన కొక్కు పూర్ణ మణికంఠ (15) పదో తరగతి పాసైనాడు. శుక్రవారం బుద్దాలపాలెం గ్రామం నుండి పోట్లపాలెం గ్రామానికి ట్రాక్టర్ ద్వారా మట్టి తోలుతుండగా డ్రైవర్‌తో పాటు వెళ్లిన మణికంఠ పోట్లపాలెం గ్రామంలోని గోడౌన్స్ వద్ద ట్రాక్టర్ తిరగబడడంతో ట్రాక్టర్ క్రింద పడి ఘటనా స్థలంలో చనిపోవడం జరిగింది.విషయం తెలుసుకున్న తాలూకా పోలీసులు మతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు తాలూకా ఎస్ ఐ సత్యనారాయణ కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సిఎం సహాయ నిధి పంపిణీ

ప్రజాశక్తి-కృత్తివెన్ను: కృత్తివెన్ను మండలానికి చెందిన పేదలు పలు ఆసుపత్రులలో వివిధ రకాల చికిత్సలు పొందిన వారికి ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్దిదారులకు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి సహయనిధి పేదలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

సమస్యల పరిష్కారంలో అలసత్వం వద్దు : యార్లగడ్డ

ట్రై సైకిళ్లు అందజేస్తున్న ఎంఎల్ఎ యార్లగడ్డ

ప్రజాశక్తి-గన్నవరం: ప్రజాసమస్యల పరిష్కారం లో అధికారులు అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ అధికారులను హెచ్చరించారు. గన్నవరం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ఆవరణలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమెల్యే యార్లగడ్డ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. నాగార్జునసాగర్ కాలువ అక్రమణల కారణం గా వియన్. పురం కాలనీ ప్రాంతాలతోపాటు, పరిసర ప్రాంతాల్లోని వ్యవసాయభూములు నీట మునుగుతున్నాయని ఆక్రమణలు తొలగించాలని రైతులు కోరారు. దావాజీగూడెం లో రహదారి, మరి కొన్ని అంతర్గత రహదారులను పునర్నిర్మించాలని స్థానికులు కోరగా నెల రోజుల్లో రోడ్‌లు నిర్మించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం గ్రామ సర్పంచ్ నిడమర్తి సౌజన్య, ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షులు ఆళ్ల గోపాలకృష్ణ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్న, చిరుమామిళ్ల సూర్యం, టీడీపీ నాయకులు జాస్తి శ్రీధర్, కొమ్మరాజు సుధీర్, మద్దినేని వెంకటేశ్వరరావు, వేములపల్లి శ్రీనివాసరావు, గుండపనేని ఉమప్రసాద్, వడ్రాణం హరిబాబు, పాలడుగు నాని పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ట్రై సైకిళ్ళు యార్లగడ్డ చేతుల మీదుగా పంపిణీ చేశారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం : శర్మిష్ఠ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): దోమల ద్వారానే మలేరియా వ్యాధి వ్యాపిస్తుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.శర్మిష్ఠ అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా నగరంలోని శుక్రవారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్. శర్మిష్ఠ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం వద్ద నుండి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మలేరియా వ్యాధి దోమల ద్వారా వ్యాపిస్తుందని మురుగునీటి నిల్వలున్న ప్రాంతాల్లో ఈ దోమల లార్వా వద్ధి చెందుతుందని మలేరియా జ్వరానికి మూలం 'ప్లాస్మోడియం' అనే పరాన్న జీవి అని ఇది దోమలతో ముఖ్యంగా ఆడ అనాఫిలస్ దోమల ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తిస్తుందన్నారు. దోమలు తమ గుడ్లను రక్తంలో వద్ధి చేసుకోవటానికి మనుషులను కుడుతుంటాయన్నారు. అప్పటికే మలేరియాతో బాధపడుతున్న వ్యక్తిని దోమ కుడితే దానికి పరాన్న జీవి సోకుతుందన్నారు. ఆ దోమ మరొకరిని కుట్టినప్పుడు లాలాజలం ద్వారా వ్యక్తి రక్తంలోకి పరాన్నజీవి ప్రవేశిస్తుందన్నారు. ఇది కాలేయంలోకి చేరుకొని పరిపక్వమై, వృద్ధి చెందుతుందన్నారు. జిల్లా మలేరియా అధికారి బి. రామారావు మాట్లాడుతూ 2025 లో జనవరి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి మలేరియా కేసులు నమోదు కాలేదన్నారు. ప్రత్యేక కార్యక్రమాలువెక్టర్ కంట్రోల్ అండ్ హైజీన్ యాప్ ప్రవేశపెట్టి వ్యాధి కారక, దోమల నియంత్రణ చర్యలపై డిజిటల్ ప్లాట్ఫాంలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న శర్మిష్ఠ

కమిషనర్‌కు సన్మానం

ప్రజాశక్తి-గుడివాడ: గుడివాడ మున్సిపల్ కమిషనర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎస్. మనోహర్‌ను శుక్రవారం ఆయన చాంబర్‌లో మున్సిపల్ షాప్స్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు యోగమిత్ర శ్రీనివాస్, రాయపల్లి కృష్ణ, సయ్యద్ గఫార్, సప్పా అప్పారావు, మెండం సుధాకర్, చుండి వేణు, మల్లి, శివ, కొత్త సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

పలువురికి బుద్ధప్రసాద్ పరామర్శ

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డలోని పలువురు ప్రముఖులను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ శుక్రవారం పరామర్శించారు. ప్రముఖ స్వచ్ఛంద సేవకులు శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు ఇటీవల పక్షవాతానికి గురై చికిత్స పొంది శుక్రవారం ఇంటికి చేరుకోగా ఆయనను ఎమ్మెల్యే పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. అదేవిధంగా నియోజకవర్గ వైసిపి నాయకులు కడవకొల్లు నరసింహారావు బావమరిది గోళ్ల నాగేశ్వరరావు ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి నాగేశ్వరావు చిత్రపటానికి పూలదండలు వేసి నివాళు లర్పించారు. మూడో వార్డులో గ్రామ ప్రముఖులు రెడ్ రౌతు మల్లేశ్వరరావు అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలుసుకొని ఆయనను పరామర్శించారు అదేవిధంగా సీనియర్ పాత్రికేయులు దివి సారంగపాణి అయ్యంగార్‌ను పరామర్శించారు.

ఉరుసు ఉత్సవాలు

ప్రజాశక్తి-గూడూరు: గూడూరు మండలం గూడూరు,పటాన్ పేటలోని హజరత్ నిర్గన్ షా ఔలియా దర్గాలో ఉరుసు ఉత్సవాలు లో భాగంగా రెండో రోజు ఉరుసు ఉత్సవాలలో ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొని నిర్గన్ షా బాబావారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో డిసి చైర్మన్ పోతన స్వామి, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ఎన్ ఏ బేగ్, దర్గా కమిటీ చైర్మన్ మహమ్మద్ యాసిన్,ఆకులమన్నాడు సర్పంచ్ మహమ్మద్ రఫీ, మాజీ సర్పంచ్లు పోతన రామోజీ, పుప్పాల , మొహమ్మద్ రెహ్మాన్, బాసం సెట్టి విజయ్, బేతల స్వామి, చింతగుంట కష్ణ, సిరివెళ్ల శ్రీను, మౌలాలి,,జోహారి, బచ్చుల రామాంజనేయులు, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి-ఉయ్యూరు

ముదునూరులో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పూర్వవిద్యార్థుల సమ్మేళనం శుక్రవారం ఉల్లాసం, ఉత్సాహంగా జరిగింది. 1984-85 పదో తరగతి విద్యార్థులు పాఠశాలలో కలుసుకుని ఒకరికొకరు క్షేమ సమాచారాలు తెలుసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈకార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మొవ్వ వెంకటనాగలక్ష్మి ముఖ్య అతిధిగా హాజరయ్యా రు. ఈ సందర్భంగా తమకు విద్యనేర్పిన అప్పటి హిందీ ఉపాధ్యాయురాలు కె బేబీసరోజినితో పాటు సర్పంచ్ వెంకటనాగలక్ష్మిని పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. అనంతరం ఇటీవల విడుదలైన పదవతరగతి పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు రూ.5 వేలు, రూ. 4 వేలు, రూ.3 వేలు చొప్పున ప్రోత్సాహక నగదుబహుమతి అందచేశారు. చదువుకున్న పాఠశాలకు తమ గుర్తుగా రూ.11 వేలు విలువచేసే బీరువా బహుకరించారు. మాజీ సర్పంచ్ మొవ్వ జ్ఞానశేఖర్, దాసే రవి తదితరులు పాల్గొన్నారు.

బిసిల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి-పమిడిముక్కల: బీసీల అభివృద్ధికి టిడిపి ప్రభుత్వం కట్టుబడి ఉందని నాయి బ్రాహ్మణులకు 20 వేల నుండి 25 వేల జీతం పెంచడం టిడిపి ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనమని నాయి బ్రాహ్మణుల జిల్లా అధ్యక్షుల దాలి ప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బీసీల అభ్యున్నతికి టిడిపి ఎనలేని కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆముదాలపల్లి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి సత్కారం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు గీతమ్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థి యలగందల డింపుల్ నాగలక్ష్మి పదో తరగతి పరీక్ష ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో నాలుగో స్థానం కైవసం చేసుకున్న సందర్భంగా కరస్పాండెంట్ ఎస్ ఎన్ బి.చారి దంపతులు శుక్ర వారం పాఠశాల ఆవరణలో ఘనంగా సత్కరించారు. 600 మార్కులకు 596 సాధించి డివిజన్‌లో మొదటి స్థానం, రాష్ట్ర స్థాయిలో 4వ స్థానాన్ని దక్కించుకోవడం తమకు ఎంతో ఆనం దంగా ఉందని చారి వెల్లడించారు. ఈ ఘన విజయం తిరువూరు చరిత్రలో మునుపెన్నడు లేదన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఎస్.ఏ.లక్ష్మి, ఇన్ చార్జ్ ప్రిన్సిపల్ సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చైతన్య కళాశాల యాజమాన్యానికి సన్మానం

ప్రజాశక్తి - నందిగామ : విజయవాడకు ధీటుగా నందిగామ విద్యారంగ కీర్తి ప్రతిష్టలను దశ దిశలా వ్యాపింపచేసిన చైతన్య ఎసి క్యాంపస్ ప్రిన్సిపాల్ అమరనేని కార్తీక్ దంపతులను ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య శుక్రవారం సన్మానించారు. నందిగామలో, నందిగామ పరిసర ప్రాంత విద్యార్థులతోనే గత 8 సంవత్సరాలుగా, భారతదేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఎంబిబిఎస్ ఐఐటి, నీట్, ఐఐఐటి, జిఎఫ్ఐటి 15 సార్లు ఎపి, తెలంగాణా ఇఎపి సెట్‌లలో 1000 లోపు ర్యాంకులు సాధించం అభినందనీయమన్నారు. విద్యార్థులను రాష్ట్రస్థాయిలో, జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకర్లుగా తీర్చిదిద్దడం హర్షణీయమన్నారు.

రిజిస్ట్రేషన్ స్లాట్ బుకింగ్‌పై అవగాహన

ప్రజాశక్తి - నందిగామ : సబ్ రిజిస్ట్రార్ రియాల్టర్స్‌కి దస్తావేజు లేఖరులకి సొసైటీ సెక్రటరీలకు సబ్ రిజిస్ట్రర్ కె.దుర్గారాణి అవగాహన కల్పించారు. స్లాట్ బుకింగ్ మూడు విధాలుగా బుక్ చేసుకోవచ్చని మొదటిది పబ్లిక్ డేటా ఎంట్రీ విధానం ద్వారా రెండోది ఐజిఆర్ఎస్ సైట్‌లోని స్లాట్ బుకింగ్ సర్వీస్ ద్వారా మూడోది సబ్ రిజిస్ట్రర్ ఆఫీసులోని సబ్ రిజిస్ట్రర్ సమకూర్చిన క్యు ఆర్ కోడ్ స్కానింగ్ చేయడం ద్వారా చేసుకోవచ్చని సూచించారు. స్లాట్ బుక్ చేసే సమయానికి ఇరు పార్టీలు సాక్షులు అందుబాటులో ఉంటే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పది నిమిషాల్లో పూర్తవుతుందని తెలిపారు. ఈ ప్రక్రియ వల్ల ప్రజలకు సమయం ఆదా అవుతుందని రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం అవుతుందని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు. ఈ విధానం శనివారం అమలులోకి రానుందని సద్వినియోగం చేసుకోగలరని నందిగామ సబ్ రిజిస్ట్రర్ కె.దుర్గారాణి కోరారు.

కంచికచర్ల : సబ్ రిజిస్ట్రర్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానం ద్వారా రిజిస్ట్రేషన్లు జరుగుతాయని స్థానిక సబ్ రిజిస్ట్రర్ నాగేశ్వరరావు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా సబ్ రిజిస్ట్రర్ ఆఫీస్ పరిధిలోని రిజిస్ట్రేషన్ సంబంధించి స్లాట్ బుకింగ్ విధానం గురించి కంచికచర్ల సబ్ రిజిస్ట్రార్ నాగేశ్వరరావు రియాల్టర్స్‌కి, దస్తావేజు లేఖరులకు సొసైటీ సెక్రటరీలకు అవగాహన కల్పించారు. స్లాట్ బుక్ చేసే సమయానికి ఇరు పార్టీలు సాక్షులు అందుబాటులో ఉంటే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పది నిమిషాల్లో పూర్తవుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రిజిస్ట్రేషన్లు సులభతరం చేసేందుకు ఈ విధానం ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల దస్తావేజు లేఖర్లు, స్టాంపు వెండర్లు, భూ యజమానులు, సొసైటీ సెక్రటరీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

విజయవంతంగా పిల్లల గుండె శస్త్ర చికిత్సలు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : నగరంలోని ఆంధ్రా హాస్పిటల్‌లో యు.కె.కు చెందిన లిటిల్ హార్ట్ చారిటీ ఆధ్వర్యంలో 34వ ఉచిత పిల్లల గుండె శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహించినట్లు ఆంధ్రా హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ పి.వి.రామారావు తెలిపారు. నగరంలోని హాస్పిటల్‌లో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత పిల్లల గుండె శాస్త్రం చికిత్సలు ఏప్రిల్ 21 నుండి ఏప్రిల్ 26వ తేదీ వరకు నిర్వహించినట్లు తెలిపారు. యుకె.సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 4500 ఆపరేషన్లు నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్రంలోనే అత్యధికంగా ఆంధ్రా హాస్పిటల్‌లో నెలకు 50లో 60 సర్జరీ చొప్పున సంవత్సరానికి 600 సర్జరీ విజయవంతంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.వి.రామారావు తో పాటు పలువురు వైద్యులు, ఆపరేషన్ చేయించుకున్న చిన్నారులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

వైద్యులు, ఆపరేషన్ చేయించుకున్న చిన్నారులు, తల్లిదండ్రులు

దూసుకెళ్లిన కారు : ఏడుగురికి గాయాలు

క్షతగాత్రులకు ఎంఎల్ఎ తాతయ్య పరామర్శ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలో చెరువు బజారు అడ్డా వద్ద రోజువారి కూలి పని చేసుకునే వారు అడ్డాపై ఉండగా వేగంగా వచ్చిన కారు కూలీలపై దూసుకు పోయింది. ఈ ప్రమాదంలో ఏడుగురు గాయాలు పాలయ్యారు. గాయపడి వారిలో ఓర్సు రామకష్ణ, తాళ్లూరి శ్రీనివాస్, బండి నాగరాజు, కుంచపు నాగరాజు, గూడెపు గోపి నరసింహుల వెంకయ్య ఉన్నారు. క్షతగాతులను జగ్గయ్యపేట ప్రభుత్వ హాస్పిటల్ తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం తాళ్లూరు శ్రీనివాస్ వెంకట గురువులను విజయవాడ తరలించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు శ్రీరాం ధనుంజయ్ (చిన్నబాబు), సీనియర్ నాయకులు కోటకృష్ణ హుటాహుటిన వేరువేరుగా ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని వారిని పరామర్శించి, సంఘటన వివరాలు తెలుసుకొని గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. కారు డ్రైవర్ మద్యం మత్తు లో ఉన్నట్లు కూలీలు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాధితులను పరామర్శిస్తున్న సిపిఎం నాయకులు

కుటుంబ తగాదాలతో దాడి : వ్యక్తి మృతి

ప్రజాశక్తి - వత్సవాయి : కుటుంబ తగాదాల నేపథ్యంలో అన్న చేసిన దాడిలో తమ్ముడు మృతి చెందిన సంఘటన మండలంలోని కాకరవాయి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు సమాచారం మేరకు కాకరవాయి గ్రామానికి చెందిన బెజ్జం ముక్కంటి భాగ్యమ్మ దంపతులకు ముగ్గురు కుమారులు, నలుగురు కుమార్తెలున్నారు. వారిలో చిన్నవాడైన అర్జున్‌కు వివాహం కాలేదు. ముక్కంటి భాగ్యమ్మ ఆమె కుమారుడు శ్రీనివాసరావు కొంతకాలం క్రితమే మృతిచెందారు. అన్నదమ్ములు కొండ, శ్రీనివాసరావు, కుటుంబాలతోపాటు అర్జున్ పక్కపక్క ఇళ్లల్లో నివసిస్తున్నారు. కొండ అర్జున్ మధ్య కుటుంబ తగాదాల నేపథ్యంలో కొండ క్రికెట్ స్టాంపుతో తమ్ముడైన అర్జున్‌పై దాడి చేశాడు. అర్జున్ తలకు బలమైన గాయాలు కావటంతో కుటుంబ సభ్యులు జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అంబులెన్స్‌లో తీసుకెళ్తుండగా మార్గ మధ్యలో అర్జున్ మృతిచెందాడు. మృతుడి సోదరి రాణి ఫిర్యాదు మేరకు ఎస్ఐ పి.ఉమామహేశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్: ఎంఎల్ఎ

ప్రజాశక్తి - నందిగామ : ప్రజాసమస్యలను తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎపి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. శు క్రవారం నందిగామ టిడిపి కార్యాలయంలో నందిగామ మండలం, పట్టణ సమస్యలపై ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజా దర్బార్‌కు పెద్దఎత్తున ప్రజలు వినతులు అందజేశారు. తాగునీటి సమస్యలు, రెవెన్యూ, గృహ నిర్మాణాలు, కరెంటు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఫలాలు పొందాలంటే తెల్ల రేషన్ కార్డు తప్పనిసరి, ప్రతి ఒక్కరు ఈకేవైసీ చేయించుకోవాలని కోరారు. ఈ నెల 30వ తేదీతో ఈకేవైసీ గడువు ముగుస్తుందన్నారు. నందిగామ నియోజకవర్గం మొత్తం మీద 15,977 మంది ఇంకా ఈకేవైసీ చేయించుకోవాలని కోరారు. సంక్షేమ ఫలాలు రావాలంటే తప్పనిసరిగా తెల్ల రేషన్ కార్డు ఈకేవైసీ పూర్తి చేసుకుని ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందిగామ తహశీల్దారు సురేష్,మున్సిపల్ కమిషనర్ రమణబాబు, టిడిపి, కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భౌతిక సంపత్తికి చట్టాల రక్షణ అవసరం

ప్రజాశక్తి - వన్ టౌన్ : ఎటువంటి రంగాల్లో అయినా బౌతిక సంపత్తికి హక్కులకు (ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్) సంబంధించిన ఆవిష్కరణలకు చట్టబద్ధమైన రక్షణ అత్యంత అవసరమని ప్రముఖ ఐ.పి.ఆర్ నిపుణుడు డాక్టర్ ఎన్.హర్షీకేశవ రాజు అన్నారు. కె.బి.ఎన్. కళాశాల రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం "ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ " అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజు మాట్లాడుతూ నూతన ఉత్పత్తిని తీసుకురావటంతో పాటు దానికి ఇండస్ట్రియల్ డిజైన్, జియోగ్రాఫికల్ ఐడెంటిఫికేషన్, ట్రేడ్ మార్క్స్ మొదలైనవి పొందటం కూడా ముఖ్యమని, ఇవన్నీ వినియోగదారుల్లో విశ్వసనీయత పెంచుతాయన్నారు. పేటెంట్ హక్కుల దాఖలులో పాత్ర ఎంత ముఖ్యమో ఉదాహరణలతో చర్చించారు. రచనలు, కళాకృతులు, సాఫ్ట్‌వేర్‌ల వంటి సజనాత్మక కృత్యాలకు సంబంధించి కాపీరైట్స్ వహించే భూమికను విద్యార్థులకు వివరంగా తెలిపారు. ఇండస్ట్రియల్ డిజైన్ ప్రాధాన్యత, నూతన ఆవిష్కరణలకు చట్టపరమైన రక్షణ, వాటిని పొందే విధానాన్ని ఉదాహరణలతో వివరించారు.

దగ్ధమైన పంట పొలం పరిశీలన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మండలంలోని కొటికలపూడి గ్రామంలో బుధవారం అగ్నికి ఆహుతైన పంట పొలాలను ఎంపిపి పోలడుగు జోత్స్న అధికారులతో కలిసి సందర్శించారు. కొటికలపూడి గ్రామంలోని పంటపొలాలను ఎలక్ట్రికల్ ఎఇ, ఎండిఒ, అగ్రికల్చర్ ఏవో శైలజ, గ్రామ వీఆర్ఒ, గ్రామ కార్యదర్శి తదితర అధికారులతో కలిసి సందర్శించారు. సన్న కారు రైతులు ఆరుగాలం శ్రమించి పంట చేతికి వచ్చిన సమయంలో ఇలా జరగటం చాలా దారుణం అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. షార్ట్ సర్క్యూట్ వల్లనే ప్రమాదం జరిగిందని గ్రామస్తులు ఆరోపిస్తున్న నేపథ్యంలో ఎలక్ట్రికల్ ఎఇని వెంటనే తగు చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వం దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకువెళ్లి రైతులకు న్యాయం జరిగేలా చేస్తానని హామీ ఇచ్చారు. ప్రమాదంలో బాధ్యత కుటుంబాలన్నీ ఎస్సీ వర్గానికి చెందిన కుటుంబాలు కావడం చేత వారు మరల తిరిగి కోలుకోలేని పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పోలడుగు దుర్గాప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షులు పల్లె శ్రీనివాసరావు, బండి వెంకటరావు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - వత్సవాయి : విద్యుదాఘాతంతో యువకుడు మృతిచెందిన ఘటన మండలంలోని తాళ్లూరులో శుక్రవారం చోటు చేసుకుంది. తాళ్లూరుకు చెందిన చర్ల జితేంద్ర (24) రోజువారీగా ఆటోలో ఉల్లిపాయల వ్యాపారం చేసుకొని సాయంత్రానికి ఇంటికి చేరుతాడు. గురువారం సాయంత్రం జితేంద్ర కూలర్‌కు నీళ్లు పోద్దామని కింద ట్యాంకులో నీళ్లు పోస్తుండగా షాక్ తగిలి పడిపోయాడు. గమనించిన తల్లి మెయిన్ ఆఫ్ స్థానికుల సహాయంతో స్థానిక వైద్యుని వద్దకు తీసుకెళ్లగా అప్పటికే మృత చెందాడు. పది రోజుల్లో వివాహం చేసుకోబోతున్న కొడుకు విగతజీవిగా మారడాన్ని జీర్ణించుకోలేని తల్లి రోదనలు మిన్నంటాయి. మతదేహాన్ని జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టు మార్టం అనంతరం కుటుంబీకులు అంత్య క్రియలు నిర్వహించారు. ఎస్ఐ పి.ఉమా మహేశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

28 నుంచి ఉచిత శిక్షణ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విజయవాడలోని ఠాగూర్ గ్రంథాలయంలో విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని గ్రేడ్-1 గ్రంథాలయ అధికారి కంచల నాగరాజు తెలిపారు. విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవటానికి ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయ శాఖ ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందని ఆయన తెలిపారు. విజయవాడలోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో పాఠశాల విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరాలు ఈనెల 28వ తేదీ నుంచి జూన్ 6వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని వివరించారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ శిక్షణ శిబిరం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ శిక్షణ శిబిరంలో పిల్లలకు కథలు చెప్పటం ,పుస్తక సమీక్షలు నిర్వహించటం, పుస్తకాలు చదివించటం, స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పటం ,చిత్రలేఖను నేర్పించడం, పెద్దలచే వివిధ విజ్ఞాన దాయకమైన అంశాలపై ప్రసంగాలు, సజనాత్మక కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన వివరించారు. ఈ శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవలసిందిగా నాగరాజు కోరారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు ఫీలింగ్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణ సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.